నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 15, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు







# భక్త సులభుడు భవ భయ హారుడు

- చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- ఉత్సవాలకు సర్వం సిద్ధం
- అడుగడుగునా గట్టి బందోబస్తు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగం

వివరాలు 2 లో..


నార్కట్‌పల్లి , ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భోళా శంకరుడు, భక్త సులభుడు, కోరిన కోర్కెలు తీర్చే నీలకంఠుడు శివ శంకరుడు ఆర్తితో ప్రార్ధిస్తే చాలు పరుగు పరుగున వచ్చి అభయమిచ్చే పరమేశ్వరుడు చెర్వుగట్టులో రాతి గుహలో నెలకొని భక్తుల కొంగుబంగారంగా అనుగ్రహిస్తున్నాడు. పరుశురాముడు తన తప:శక్తిధార పోసి దేశ మంతటా స్థాపించిన శివలింగాలలో 108 వ శివలింగం చెర్వుగట్టులో వెలసిన స్వయంభువుడు పరమేశ్వరుడు , అక్కడే లక్షల సంవత్సరాలు తపస్సు చేసిన పరశురామునితో పరమేశ్వరుడు ' ఇన్నాళ్ళూ నువ్వు తపస్సు చేసి నన్ను మెప్పించిన ఈ క్షేత్రం సుప్రసిద్ధ క్షేత్రాలలో ఒకటై ప్రకాశిస్తుందని, ఇక్కడినుండి కలియుగాంతం వరకు నేను నిలిచియుండి భక్తులయొక్క చిరకాల వాంచలను నెరవేరుస్తుంటాను' అని వాగ్దానం చేసి అంతర్ధాధన మయ్యాడు. ఇంతటి ప్రాశస్త్యం గల క్షేత్రంలో కడగళ్ళు తీర్చే 'మూడుగుండ్లు', సౌభాగ్యాలను కాపాడే పార్వతీ అమ్మవారి ఆలయం మరింత విశిష్ఠత కలిగినవి.చెర్వుగట్టు క్షేత్రంలో అమావాస్య జాతర మరో విశిష్ఠత కలిగిన అంశం.మానసిక ప్రశాంతత, ఆరోగ్య సమస్యల నివారణ ఇక్కడ తప్పక లభించే ఫలాలు.అమావాస్య నాడు ఇక్కడ నిద్రించి స్వామి వారి పుష్పయాగం సేవలను తిలకించి తరించిన వారికి సమస్త శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మిక.

# నేటి నుండి అంతర్గత మూల్యాంకన పరిశీలన

## నేటి నుండి తనిఖీలు

## 30 పర్యవేక్షక బృందాలు ఏర్పాటు



2 లో..

ప్రభాతవార్త సూర్యాపేట :

పదవ తరగతి విద్యార్థులకు అంతర్గత మార్కులు కేటాయించేందుకుగాను రికార్డుల పరిశీలనకు మానిటరింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ మోడల్ స్కూల్స్ గురుకుల పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో నేటి నుండి అంతర్గత మూల్యాంకన పరిశీలనకు బృందాలు ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 30 పర్యవేక్షకు బృందాలు అంతర్గత మార్కులను పరిశీలించనున్నారు. ఎఫ్ ఏ వన్ నుంచి ఎఫ్ఏ 4 వరకు ఆయా సబ్జెక్టులలో విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, పుస్తక పఠనం, ప్రాజెక్టు వర్క్ వ్రాత పుస్తకాలను ఈ బృందాలు తనిఖీ చేసి మార్కులను కేటాయిస్తారు. 20 మార్కులను ఇవ్వనున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు సక్రమంగా మార్కులు నమోదు చేశారా, విద్యార్థులు సరిగా రాశారా తదితర అంశాలను ఈ బృందాలు పరిశీలించనున్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు



16లో...

# నవమాసాలు మోసి కన్నబిడ్డను కంపచెట్లలో వేసిన కసాయి తల్లి

మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నవమాసాలు మోసి పేగు తెంచుకొని పుట్టిన బిడ్డను అమానుషంగా కంప చెట్లల్లో వదిలేసింది ఓ కసాయితల్లి. వివరాలలోకి వెళితే మండలంలోని సుల్తాన్‌పూర్ తండా శివారులోని కంపచెట్లలో అప్పుడే పుట్టిన ఆడ శిశువును ముళ్ల పొదల్లో వదిలేసి వెళ్లారు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు.



16లో...

# భక్త సులభుడు , భవ భయ హరుడు

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ శ్రీశైలం చెర్వుగట్టు దేవస్థానం**

**భక్తుల కొంగుబంగారం రామలింగేశ్వర స్వామి దర్శనం**

**సమస్త దోషనివారణకు సులభ మార్గం అమావాస్య విశేష పూజ**

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీశ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతుంది.స్థల పురాణం ప్రకారం పరశురాముడు ప్రతిష్ఠించిన 108 శివలింగాలలో చెర్వుగట్టు క్షేత్రంలో ప్రతిష్ఠించిన శివలింగం చివరిదిగా ప్రసిద్ధి చెంది యున్నది.భార్గవ రాముడు తపస్సు చేసిన ఈ పవిత్ర స్థలం ఎంతో మహిమాన్వితమైనదిగా భక్తులు విశ్వశిస్తారు. కోరికలు తీర్చే భక్త వత్సలుడైన స్వామి వారు ఈ ప్రాంత భక్తుల పాలిట ఇలవేల్పు.ఈ గుట్టపై కొలువై ఉన్న స్వామి వారి మూల లింగ రూపం వెనుక వైపు జడల ఆకారంలో ఉండటం వల్ల స్వామి వారిని జడల రామలింగేశ్వర స్వామి అని పూజిస్తారు. అద్దంకి- హైద్రాబాదు, హైద్రాబాదు- విజయవాడ, రహదారిని ఆనుకుని ఉన్న ఈ పుణ్యక్షేత్రం నల్లగొండ పట్టణానికి కేవలం 13 కిలోమీటర్ల దూరంలో ఈ పుణ్యక్షేత్రం ఉంది. రవాణా పరంగా అన్ని సౌకర్యాలతో విరాజిల్లడంతో ఈ క్షేత్రాన్ని చేరుకోవడం భక్తులకు సులభతరం.రవాణా సౌకర్యం ఉన్నందువల్ల ఈ క్షేత్రం త్వరిత గతిన అభివృద్ధి చెందుతుంది.దేవస్థానంలో పూజాధికాలు, ప్రత్యేక అభిషేకార్చనలు, ఉత్సవాలు అత్యంత వైభవంగా శైవాగమన శాస్త్ర ప్రకారం జరుగుతాయి.క్షేత్రప్రాశస్త్యం రోజురోజుకు పెరుగుతుండడంతో ఏ ఏటికాయేడు భక్తుల రద్దీ కూడా పెరుగుతోంది దానితో దేవాస్థాన ఆదాయం కూడా పెరుగు తూ అభివృద్ధికి తోడ్పడుతుంది.ఇటీవలే దేవస్థానం 6(బి) గ్రేడ్ సహాయ కమిషనర్ స్థాయికి అప్‌గ్రేడ్ అయ్యి ంది.పాలకవర్గం, సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారుల సమిష్టి కృషితో దేవస్థానం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది. ఈ క్షేత్ర ప్రాశస్త్యానికి సంబంధించి పలు రకరకాలుగా చెప్పుకుంటు న్నప్పటికీ ప్రధానంగా ఒకే చరిత్రను స్థలపురాణంగా నమ్ముతారు.

**స్థల పురాణం:**

పూర్వం త్రేతాయుగంలో కార్తవ్యవీరార్జునుడు అనే చక్రవర్తి తన పరివారంతో జమదగ్ని మహర్షి ఆశ్రమానికి వెళ్ళగా అక్కడ ఉన్న కామధేనువు కృపతో జమదగ్ని క్షణకాలంలో వారికి షడ్రసోపేతమైన విందు భోజనాన్ని సమకూర్చాడు, దీనికి ఆశ్చర్యపోయిన ఆ చక్రవర్తి కామధేనువును తనకు ఇవ్వాల్సిందిగా జమదగ్నిని కోరతాడు అందుకు మహర్షి నిరాకరించడంతో బలప్రయోగంతో గోమాతను వెంట తీసుకెళ్లే ప్రయత్నానికి పూనుకుంటాడు. నిస్సహాయుడైన జమదగ్ని తనను తాను కాపాడుకోవాలని గోమాతను ప్రార్థించగా గోమాతనుండి వెలువడిన అక్షయ సైన్యం కార్తవీర్యుని సైన్యాన్ని అంతమొందించడంతో కోపోద్రిక్తుడైన కార్తవీర్యుడు జమదగ్ని పై దాడి చేయడంతో ఆయన కుమారుడైన పరశురాముడు కోపోద్రిక్తుడై కార్తవ్యవీరార్జుడిని ఓడిస్తాడు.ఓటమిని భరించలేని కార్తవీర్యుడు, పరశురాముడు ఆశ్రమంలో లేని సమయం చూసి దాడి చేసి జమదగ్నిని సంహరిస్తాడు.విషయం తెలిసిన పరశురాముడు కార్తవీర్యార్జునుణ్ణి సంహరించడంతో పాటు 21సార్లు భూప్రదక్షిణ చేసి క్షత్రియులందరిని సంహరించాడు. క్షత్రియ రక్తంతో తన తండ్రికి పితృతర్పణం వదిలిన తర్వాత భూమండలాన్నంతటినీ బ్రాహ్మణ శ్రేష్ఠుడు, బ్రహ్మ మానస పుత్రుడైన కశ్యప ప్రజాపతికి దాన దాక్షిణగా సమర్పించాడు.ఆ తర్వాత విశ్వకళ్యాణం కోసం ,లోకం సుఖశాంతులతో వర్ధిల్లాలని భావించి 108 పవిత్ర క్షేత్రాలలో శివలింగ ప్రతిష్ఠచేసి కొన్ని లక్షలసంవత్సరాల తన తపశ్శక్తిని ప్రతి క్షేత్రంలోని శివలింగానికి ధారపోసి విశ్వశాంతిని నెలకొల్పాడు. పరశురుడు ప్రతిష్ఠించిన 108 శివలింగాలలో ఈ క్షేత్రం ఆఖరిది, ఎన్నో లక్షలసంవత్సరాలు ఇదే క్షేత్రంలో తపస్సు చేసినా పరమశివుడు ప్రత్యక్షం కానందున ఆగ్రహించి,తాను ప్రతిష్ఠించిన శివలింగం యొక్క ఊర్ధ్వభాగంపై తన పరశువుతో (గండ్ర గొడ్డలి) వేటువేశాడు. అప్పుడు పరమేశ్వరుడు ప్రత్యక్షమై ఇన్నాళ్ళు తపస్సు చేసి తనను మెప్పించిన ఈ చెర్వుగట్టు క్షేత్రం సుప్రసిద్ధ శైవక్షేత్రాలలో ఒకటై ప్రకాశిస్తుందని ఇక్కడే తాను కలియుగాంతం వరకు నిలిచి యుండి భక్తుల చిరకాలవాంఛలను నెరవేరుస్తుంటానని వాగ్దానం చేసి అంతర్ధానం అయి అదృశ్య రూపంలో భక్తుల కోరికలు తీరుస్తున్నాడని ప్రతీతి. ఇక్కడి మూలమూర్తి యగు శివలింగం పైభాగంలో జడలుగా ఉన్నందున స్వామిని జడలరామలింగేశ్వరుడని పూజిస్తారు.

**భక్తుల కడగండ్లు తీర్చే మూడు గుండ్లు**

కైలాసాన కొలవై ఉన్న శివుడు చెర్వుగట్టు గుట్టపై ఎత్తైన కొండపై గల మూడు గుండ్లపై వెలసి, తనను మూడు గుండ్లు ఎక్కి దర్శించే భక్తుల సమస్త కోరికలు తీర్చి, పాపభీతి, కల్మశాలు పోయి శారీరక, మానసిక క్షీణతలు తీరిపోయి ఆరోగ్య వంతులుగా అనుగ్రహిస్తున్నాడు.గతంలో అత్యంత భక్తి శ్రద్ధలు కలిగి ఉండి కల్మశం లేనివారే ఇరుకైన రెండు కొండలమధ్యగా వెళ్లి స్వామివారిని దర్శించుకోగలిగేవారు. ప్రస్తుతం ఆ స్వామిని అందరు దర్శించేందుకు వీలుగా దేవస్థానం వారు మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేశారు.

**అమావాస్య జాతర**

ప్రతి నెల అమవాస్యకు ఇక్కడ జరిగేప్రత్యేక పూజలకు ఎంతో ప్రాచుర్యం ఉంది. ఆరోజు స్వామివారిని దర్శించుకొని దేవస్థానం వారు ఏర్పాటు చేసే లక్ష పుష్పార్చన మరియు స్వామి వారి పల్లకి సేవను తిలకించి ఆ రాత్రికి స్వామి సన్నిధిలో నిద్రిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని,శారీరకంగా, మానసికంగా వచ్చే వ్యాధులు, నరదోశ,గ్రహదోశాదులు పోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. భక్తులు తమ సంకల్పాన్ని, మొక్కులను బట్టి 3, 5 అమావాస్యలు నిద్ర చేస్తారని నమ్మిక.

**అమ్మవారి దేవస్థానం**

అమ్మవారి దేవస్థానం ఇక్కడి మరో ప్రత్యేకత.కొండపై స్వామి వారు కొండ కింద శ్రీ పార్వతీ అమ్మవారు వేంచేసి ఉన్నారు.సకల సౌభాగ్యదాయినిగా వెలసిన అమ్మవారు అన్ని శుభాలకు ఆది దేవతగా ఇక్కడ భక్తుల పూజలు అందుకుంటున్నారు.ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజు అమ్మవారిని పల్లకి సేవతో యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు గ్రామాలలోని పురవీధులలో ఊరేగించి గుట్టపై గల స్వామి వద్దకు చేర్చడం సాంప్రదాయం.అనంతరం బ్రహ్మోత్సవాలలో కళ్యాణ ఉత్సవం,అగ్నిగుండాలు,దోలోత్సవం, దోపోత్సవం మొదలగు అన్ని సేవల అనంతరం అమ్మవారిని తిరిగి పల్లకి సేవతో గుట్టకింది ఆలయంలో ప్రవేశింపజేస్తారు.భక్తులు తమ కోర్కెలు తీర్చినందుకు మొక్కు బడిగా కోడెలు, మేక పోతులు, ధన,కనక వస్తువులను కానుకలుగా సమర్పించుకుంటారు.

**వార్షిక బ్రహ్మోత్సవం**

ప్రతి సంవత్సరం మాఘమాసంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతాయి.ముఖ్యంగా రథసప్తమి రోజు జరుగు స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, అనంతరం అగ్నిగుండాలు ఇక్కడి ప్రత్యేకత.ఈ ఉత్సవాలను తిలకించి తరించడానికి అనేక ప్రాంతాలనుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామి వారి కృపను పొందడానికి అగ్నిగుండాలలో నడుస్తారు.

**దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు:**

గత కొంత కాలంగా చెర్వుగట్టు దేవాలయ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.భక్తులు మరియు దాతల సహకారంతో నూతనంగా వినాయక విగ్రహం, వసతి గృహాలు, రాతి కళ్యాణ మండపం, గోపుర నిర్మాణం వంటి పనులు చేపట్టారు.లక్షల వ్యయంతో నీటి సంపు, వసతి గృహ సముదాయం, పిపిజిఐషెడ్స్, పుష్కరిణి వద్ద బట్టలు మార్చుకోడానికి షెడ్ల సదుపాయం కల్పించబడింది.దేవాలయం పూర్తిగా ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా రూపుదిద్దుకోడానికి గుట్టపైన ప్రాకార మండపం,కరెంటు ట్రాన్స్ ఫార్మర్, ఘాట్ రోడ్డుపై బిటి రోడ్డు, గుట్టపై సిసిరోడ్లను, మొబైల్ టాయిలెట్లు, గుట్ట పైనుండి కిందకి డ్రైనేజి సదుపాయం, యాగశాల,నవగ్రహ మంటపం, క్యూలైన్ల నిర్మాణం,అమ్మవారి దేవాలయ పునఃనిర్మాణం, మూడంతస్తుల రాజగోపురం, అమ్మవారి దేవాలయం వద్ద గోశాల ఏర్పాటు, ఘాట్ రోడ్డు రిటైనింగ్ వాల్ నిర్మాణము, అద్దాల మండప నిర్మాణం, ఘాట్ రోడ్డు మలుపులో శివ పార్వతులు, దక్షిణామూర్తి మరియు నటరాజ స్వామి విగ్రహాల ఏర్పాటుతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారు.అంతే కాకుండా భక్తులు దాతలు సహకరిస్తే యల్లారెడ్డిగూడెం ఆర్చి నుండి గుట్టపైకి భక్తుల కొరకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలనే ఆలోచన ఉందని ఇందుకు దాతలు సహకరిస్తే ఈ ఆలోచన కార్యరూపం దాలుస్తుందని దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఆకాంక్షిస్తున్నారు.

**శాశ్వత నిత్యాన్న దాన పథకం**

దేవాదా శాఖ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి భక్తుల సౌకర్యార్థం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం రోజురోజుకు ఎంతగానో అభివృద్ధి చెందుతూ దాతల ఆదరణతో నిత్య కళ్యాణం పచ్చతోరణంలా కొనసాగుతుంది.ప్రతి రోజు దాదాపు 300 మంది, ప్రతి సోమవారం, ప్రతి నెల ఆమావాస్య రోజులలో 500-1000 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాదాలను అందిస్తున్నారు.అదే విధంగా దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఇంకా ఎంతగానో ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగించడానికి వీలుగా ఉంటుందని దేవాలయ అధికారులు ఆకాంక్షిస్తున్నారు. దేవస్థానంలో ప్రవేశ పెట్టబడిన నిత్యాన్నదాన పథకంలో రూ.1116/- ఆపైన ఎంతైనా చెల్లించి ప్రతి రోజు జరుపబడు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చును.రూ.10,000/- ఆపైన చెల్లించిన వారిని పోషకులుగా, రూ.25,000/- ఆపైన చెల్లించిన వారిని రాజపోషకులుగా, రూ.50,000/- ఆపైన చెల్లించిన వారిని మహోన్నత రాజపోషకులుగా, రూ.1,00,000/- చెల్లించిన వారిని మహోన్నత మహారాజపోషకులుగాగుర్తించి ప్రతి సంవత్సరం దాతలు కోరిన రోజున వారి పేరున ఉచిత అన్నదానం చేయబడుతుంది.స్వామి వారిని దర్శించుకోడానికి నిత్యం గుట్టపైకి వచ్చే భక్తుల కొరకు స్వామి వారి లడ్డూ , పులిహోర ప్రసాదాలను దేవాలయం వారు అందరికీ అందుబాటు ధరలలో అందిస్తున్నారు.

ఈ పుణ్యక్షేత్రానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం అమావాస్య మరియు బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక బస్సులు అంతే కాకుండా ప్రతి రోజు నార్కట్‌పల్లి- నల్లగొండ వయా చెర్వుగట్టు బస్సులను ఆర్‌టిసి నడుపుతుంది.క్షేత్రానికి పెరుగుతున్న ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ కులాలకు సంబంధించి ఆయా వర్గాల వారి కోసం ప్రత్యేక నిత్యాన్నదాన సత్రాలు మరియు వసతి గృహాలను నిర్మించేందుకు పలు సంఘాలవారు ముందుకు వస్తున్నారు.ఈ క్షేత్రంలో మొట్టమొదలు నార్కట్‌పల్లి, చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం ఆర్య వైశ్యులు పూనుకుని స్వామి దర్శనానికి వచ్చే ఆర్య వైశ్య భక్తుల సౌకర్యార్థం రెండు అన్నదాన మరియు వసతి గృహ సత్రాలను ఏర్పాటు చేశారు.పలు కులసంఘాలకు చెందిన అన్నదాన మరియు వసతి గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయి.నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో నల్లగొండ జిల్లాలోనే అతి పెద్ద పురాతన శైవక్షేత్రంగా చెర్వుగట్టు భాసిల్లుతుంది.

# నేటి నుండి అంతర్గత మూల్యాంకన పరిశీలన

మొదటి పేజీ తరువాయి

స్లిప్ టెస్ట్ కు 5, క్షేత్ర పరిశీలనకు 5, పుస్తక సమీక్షకు 5, వ్రాతకు ఐదు మార్కులను కేటాయించారు. ఒకవేళ తక్కువ మార్కులు కేటాయిస్తే పరిశీలనకు వచ్చిన బృందాలు సరిచేయనున్నారు. 20 మార్కులు అంతర్గత మార్కులకు కేటాయించగా రాత పరీక్షల్లో వచ్చిన 80 మార్కులకు పరీక్ష పేపర్లు ఇవ్వనున్నారు. అంతర్గత మూల్యాంకన మార్కులను వార్షిక రాత పరీక్షల్లో వచ్చిన మార్కులకు కలుపుతారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ ఉన్నత, కస్తూర్బా గాంధీ, మోడల్ పాఠశాలలు 197 ఉన్నాయి. వాటిల్లో పదో తరగతి చదివే విద్యార్థులు 5414 మంది ఉన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు 19 ఉండగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 1752 మంది ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలలు 111 ఉండగా వాటిల్లో పదో తరగతి విద్యార్థులు 4780 మంది విద్యార్థులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 11946 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 20 వరకు ఈ బృందాలు పాఠశాలలను తనిఖీ చేసి అంతర్గత మూల్యాంకన రికార్డులను పరిశీలించనున్నారు.30 టీంలను ఏర్పాటుచేసి ఒక్కొక్క టీంకు ప్రధానోపాధ్యాయులు టీం లీడర్ గా వ్యవహరిస్తారు. మిగిలిన వారు సబ్జెక్ట్ టీచర్లు ఉంటారు. పగడ్బందీగా రికార్డులను పరిశీలించాలని బృందాల సభ్యులకు అధికారులు ఆదేశించారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు సమాచారం అందజేశారు. రికార్డులను విద్యార్థులు సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశీలన అనంతరం మార్కులను ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఈ మేరకు ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో రికార్డులను రాయిస్తూ పనులు పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మార్చిలో వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ముందుగానే అధికారులు అంతర్గత మూల్యాంకన రికార్డుల పరిశీలన కార్యక్రమాన్ని ముగించేందుకు సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాల్లో, మోడల్ స్కూల్స్ లలో, కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. రోజువారీగా సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలను కూడా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణలో ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించారు. మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం లో పదో తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వచ్చేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ఉపాధ్యాయులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతున్నారు. అధికారులు సైతం మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని ఆదేశించడంతో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు

# ఘనంగా వసంత పంచమి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:



హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో వసంత పంచమి,జ్ఞాన సరస్వతి దేవి జన్మదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల యజమాన్యం సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించా వేద పండితుల సమక్షంలో చిన్నారులకు జ్ఞానజ్యోతులు వెలిగేలా అశీర్వచనాలు అందజేసి అక్షరభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి, చిన్నారులు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**న్యూకిడ్స్ పాఠశాలలో:** హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాలలో వసంత పంచమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూగ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం విద్యార్థులచే తల్లి తండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మనాది రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:



ఈనెల 11వ తేదీన నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి 9వ కరాటే టోర్నమెంట్‌లో హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభణు కనబరిచి పథకాలను సాధించారు. పాఠశాలకు చెందిన సిద్దు 2 స్వర్ణ, ప్రవశ్రీ 2 కాంస్య, లేహాన్య, యశ్వీత, మన్వీ, జస్వీక, యువరాజ్, కార్తీకేయ, వంశీ, రిత్విక్, హరిషిత,, రాంచరణ్‌లు కాంస్య, ధర్మతేజ రజిత పథకాలను సాధించినట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈసందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్‌లు, గోపినాయర్, పీఈటీ యడవల్లి రాంబాబు, ఊర విజయ్‌కుమార్, కరాటే మాస్టర్ కె.సైదులు అభినందించారు.

# ఘనంగా బసంత్ పంచమి

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సరస్వతి దేవి దేవాలయంలో బసంత్ పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాన్ని దేవాలయ అర్చకులు శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లో బుధవారం మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్త్ డ్యాంపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాములు ఉద్యోగ సంఘాల నాయకులు రాజా, స్థానిక పాత్రికేయులు మల్లికార్జునరావు, శ్యామ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ మహిళ మృతి


పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి14,ప్రభాతవార్త:



ప్రమాదావశాత్తు విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మేడారం గ్రామంలో బుదవారం నాడు చోటుచేకుంది,గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం మేడారం గ్రామాన్ని చెందిన గొంగడాల జానమ్మ 33సం,ఇంట్లో పని చేసుకుంటూ టీవీ పక్కన ఉన్న ప్లగ్‌ను వేసే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు,చుట్టు ప్రక్కల ఉన్న బందువులు వచ్చి చూసే సరికి విద్యుత్ షాక్ తగిలి పడిపోయినట్లు తెలిపారు, మృతురాలికి భర్త,కొడుకు,కూతురు ఉన్నారు,మృతురాలు భర్త గొంగడాల శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు, తెలిపారు.

# ఘనంగా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి నగర సంకీర్తన

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:



నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి నగర సంకీర్తన బుధవారం పట్టణంలోని రామగిరిలోని రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొని శ్రీ పార్వతీ జడల రామాలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా ఉండేందుకు అన్ని రకాల భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నార్కట్‌పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఉషయ్య



గౌడ్, భూపాల్‌రెడ్డి, నేతకాని కృష్ణయ్య, రేగట్టె రాజశేఖర్‌రెడ్డి, పున్నపురాజు యాదగిరి, వారాల రమేష్, రేగట్టె నరసింహారెడ్డి, నల్లగొండ పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:



బంజారుల అరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని గిరిజన ప్రజా సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్ధార్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి తండాలో బోగు బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. మహారాజ్ జయంతి నాడు సెలవు దినంగా ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డికి, సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలకు జిల్లా బంజారులందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జటావత్ తులస్యానాయక్,రమావత్ నరేష్‌నాయక్, రమావత్ హేమ్లానాయక్, కృష్ణ, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసీఎస్ చైర్మన్,వైస్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి14,ప్రభాతవార్త:

పిఏపల్లి మండల సహకార సంఘంకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి,వైస్ చైర్మన్ సపావత్ సీతారాం నాయక్‌లకు డ్రైరెక్టర్లు, అధికారులు,ప్రజలు బుదవారం నాడు సహకార సంఘం కార్యలయంలో ఘనంగా సన్మానించారు,అనంతరం ఆయన కార్యలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి చెక్కులపై తొలి సంతకం పెట్టిన్నారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు,రైతులకు అందరికి అందుబాటలో ఉంటు వారి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో సీఈఓ వెంరటేశ్వర్‌రెడ్డి, డ్రైరెక్టర్లు మద్దిమడుగు అచ్యుత్‌కుమార్, జానిమియా, ఆంజనేయులు, రమేష్‌నాయక్, నాయకులు తేర సుదాకర్‌రెడ్డి, తేర రాజు,శ్రీనివాస్‌రెడ్డి,గోర్ల శ్రీనివాస్, ఘనపురం శంకర్,జానారెడ్డి, దర్మపురం శ్రీనివాస్,చందు,తూటిపల్లి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి: పేర్ల నాగయ్య

*తుంగతుర్తి, ఫిబ్రవరి 14:*

ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని బుధవారం తుంగతుర్తిలో బైక్‌ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపును ఇవ్వడం జరిగింది. రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పాదయాత్ర చేస్తుంటే వారిపై టియ్యర్ గ్యాస్ ప్రయోగించడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. రైతు పంటలకు గిట్టుబాటు ధర, సమాన పనికి సమాన వేతనం, కార్మికలకు కనీస వేతనం రూ.26వేలు, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు గుగులోతు రాజారాం, సీఐటీయు నాయకుల బుర్ర శ్రీనివాస్, ఐఎఫ్‌టీయు కాసర్ల దుర్గయ్య, అరుణోదయ జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బొంకూరి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

*పెద్దవూర, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*



కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని తిప్పి కొట్టాలని కార్మికులు, కర్షకులు ఏకమై పెద్ద ఎత్తున భారతదేశ వ్యాప్తంగా ఈనెల 16న జరిగే సమ్మెలో భాగస్వామ్యం కావాలని సీఐటీయు జిల్లా నాయకులు ఎస్‌కె.బషీర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవన విధానంపై పెనుభారం తెచ్చి మోపుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించి పోరాటాల ద్వారానే రాబోయే ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా సహాయకార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, ఎలక్ట్రిషన్ మండల అధ్యక్షులు, సిఐటియు డివైఎఫ్ఐ మండల కన్వీనర్ తరి రామకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల కార్యదర్శి ఊరే ప్రభాకర్, ఊరే యాదయ్య, కేశయ్య, దుగ్యాల శ్రీను, వెంకటయ్య, బొడ్డు శంకర్, కోక దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

# మండల తహాశీల్దార్‌గా గుగులోతు ప్రసాద్

*కట్టంగూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త*



కట్టంగూర్ మండల నూతన తహాశీల్దార్‌గా గుగులోతు ప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహాశీల్దార్‌గా పని చేసిన డొంకెన స్వప్న జిల్లాలోని తిప్పర్తి మండలానికి బదిలీకాగా నకిరేకల్ తహ శీల్దార్‌గా పనిచేస్తున్న గుగులోతు ప్రసాద్‌ను కట్టంగూర్‌కు బదిలీ గావించడంతో ఆయన పదవీబాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా తహాశీల్దార్‌కు ప్రసాద్‌కు మండల రెవెన్యూ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తహాశీల్దార్ ప్రసాద్ నకిరేకల్ నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించి జిల్లా అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ జాకటి సుకన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, రెవెన్యూసిబ్బంది, బిఎల్‌ఓలు మేకల బిక్షమమ్మ, ఎం.మంగ, ఎన్.చంద్రకళ, వై.పద్మ, ఆర్.లలితకుమారి, సైదమ్మ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ కోర్టుల ఏర్పాటు అభినందనీయం

మాజీ జడ్పీటిసి మాద యాదగిరి

*కట్టంగూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త*



మండలకేంద్రాల్లో ఫుడ్‌కోర్టుల ఏర్పాటు అభినందనీయమని మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కురుమర్తి క్రాస్‌రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన టేస్టీ ఫుడ్‌కోర్టును పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్‌తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి,గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, మిట్టపల్లి శివ, చెరుకు సైదులు, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్, మర్రి రాజరత్నం,గాదగోని వెంకన్నగౌడ్, బుచ్చాల వెంకన్న, గుండు శేఖర్, కానుగు శ్రీను, ఐతగోని సైదులు, మద్దెల గణేష్,శ్రీకాంత్, ఈసం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 14:*



కొండమల్లేపల్లి పట్టణంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వసంత పంచమి పర్వదినం పురస్కరించుకుని జగన్ హేమలత దంపతుల కుమారుడు సహర్ష్ అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. సహర్ష్ అక్షరాభ్యాసం సందర్భంగా వారి తల్లిదండ్రులు అంగన్‌వాడీ పిల్లలకు 10 పలకలను ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బూడిత జ్యోతి, హెల్పర్ హసీన, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపిన బుసిరెడ్డి ఫౌండేషన్

*పెద్దవూర, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*




నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు వసంత పంచమి సందర్భంగా బుధవారం శ్రీవైష్ణవి కన్‌స్ట్రక్షన్స్ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వసంత పంచమి ప్రాముఖ్యతను తెలియజేశారు. వసంత పంచమి పండుగ సరస్వతీ దేవికి అంకితం చేయబడినట్లు పేరు సూచించినట్లుగా, ఈ పండుగ వసంత ఋతువు ఆగమనాన్ని సూచిస్తుందని తెలిపారు. మాఘ మాసంలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి రెండవ వారంలో వస్తుందని తెలిపారు. ఈ పండుగ ఒక శుభ సమయంగా పరిగణించబడుతుందని వసంత పంచమి పండుగ ప్రాముఖ్యతను గురించి తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానించిన వాసవి క్లబ్

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మునిస్పాల్టీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరితలను బుధవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూరవ్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వాసవిక్లబ్ మాజీ అధ్యక్షుడు నటరాజ్, మాజీ కోశాధికారి పుల్లయ్య, మాజీ సెక్రటరీ పాల్వాయి గోపాలకృష్ణ, గజ్జల కోటేశ్వరరావు, వాసవిక్లబ్ సభ్యులు రాము, పోతుగంటి సత్యనారాయణ, గుంటూరు శ్రీనివాస్ తదితరులున్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 14:*



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన చేవూరి చెన్నయ్య మాణిక్యమ్మల కుమార్తె ప్రియాంక నిశ్చితార్థ వేడుకలు బుధవారం పట్టణ కేంద్రంలోని సాయి కృప ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. నిశ్చితార్థ వేడుకలకు ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని కాబోయే నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్‌లు గంధం సురేష్, ముడావత్ మంగ్యానాయక్, చేవూరి కార్తీక్, వరికుప్పల శ్రీను, బక్కలయ్య, ఎండి ఖదీర్, ఆర్.సేవానాయక్, రమేష్‌నాయక్, ఫణి, అంజి, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తులనడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షునిగా నాగిళ్ళ మురళి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త): టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షునిగా నాగిళ్ళ మురళిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె. శేఖర్ రెడ్డిలను ఏకగ్రీవంగా బుధవారం పట్టణంలోని టిఎన్‌జీవో జిల్లా కార్యాలయంలో ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షునిగా డిఐ రాజు, జిల్లా కోశాధికారిగా మేడి జయరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా పాల్వాయి గామయ్య,డి. యాదయ్య, కొంగర దశరథ, తిరునగిరి రమాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఈసం రమేష్, దిరావత్‌సైదులు నాయక్, మహమ్మద్ అన్వర్, ఎన్. రమ్యసుధ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.భాస్కర్, పబ్లిసిటీ సెక్రటరీగా ఏ రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఆర్ బిక్షం, బుర్రి కిరణ్‌కుమార్, జై అనురాధ, సబ్వేరా సుల్తానాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి ఎలక్షన్స్‌కి మాజీ జిల్లా అధ్యక్షులు పందిరి వెంకటేశ్వర మూర్తి, మామిడాల రమేష్, ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. ఎలక్షన్ నిర్వహణలో సంబంధిత సభ్యులందరూ పాల్గొన్నారు. ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ఎం.శ్రవణ్‌కుమార్ సేవలను రాష్ట్రస్థాయిలో ఉపయోగించుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ళ మురళి, జై శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం అనునిత్యం పోరాడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతామని అన్నారు.



# సిలిండర్ల పట్టివేత

చిట్యాల, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):



వాణిజ్య అవసరాలకు గృహ వినియోగించే గ్యాస్ సిలిండర్లు వాడుతున్న హోటల్స్, దాబాలు, టీ సెంటర్‌లపై బుధవారం అకస్మికంగా దాడి చేసి 26 సిలిండర్‌లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆదేశాల మేరకు సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.

# పంట పొలాల పరిశీలన

## ..మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు,14ఫిబ్రవరి,(ప్రభాతవార్త): మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో వరి పంట పొలాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు గమనించడం జరిగిందని అన్నారు. రైతులు యూరియా పై పాటుగా చల్లేటప్పుడు ఎక్కువ మొత్తంలో చల్లవద్దని ,ఎకరాకు 25 కెజీల యూరియాలో 15 కెజీల పొటాషియం కలిపి చల్లాలని తెలిపారు. పొటాషియం లోపం ఉండటంవల్ల రైతులు ఖచ్చితంగా పోటాషియం ఎరువును పైపాటుగా చల్లుకోవాలని, దీనివల్ల గొలుసు గట్టిగా రావడం,గింజ తాలు పోకుండా ఉండేందుకు సహాయపడుతుందన్నారు. అగ్గి తెగులు,మెడ మెరుపు, పొట్ట కుళ్ల వంటివ తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడులు రావడానికి దోహదపడుతుందని అన్నారు.అగ్గి తెగులు నివారించడానికి ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా వాలిడామైసిన్ 500ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలిన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, గ్రామ కార్యదర్శి లింగస్వామి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# నూతన తహశీల్దార్‌గా కృష్ణ

చిట్యాల, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త): చిట్యాల మండల నూతన తహశీల్దార్‌గా జి.కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. ప్రస్తుతం తహశీల్దార్‌గా పని చేస్తున్న జి. దశరథ నల్లగొండ జిల్లా చండూరుకు బదిలీపై వెళ్ళారు. మల్కాజిగిరి జిల్లా నుండి కృష్ణ బదిలీపై చిట్యాల తహశీల్దార్‌గా వచ్చారు.



# పుల్వామా అమరవీరులకు నివాళులు


చిట్యాల, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):



పట్టణంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో జమ్ముకాశ్మీర్‌లో 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడిలో మరణించిన భారత సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కొవ్వొత్తులతో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏట పోల గోవర్దన్, ఉపాధ్యాయులు గంగపురం రాము, బాలగోని లింగయ్య, ఎండి నేహా, అనిత, చంద్రశేఖర్, మహమ్మద్ ఫరీద్, మధు విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ

చిట్యాల, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):



ఈనెల 16న జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిట్యాల మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ప్రజలకు అవసరమైనటువంటి నిత్యావసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రెడపాక మల్లయ్య, సిరిపంగ యాదయ్య, హెచ్చు సైదులు, మేడి శంకరయ్య, మాంకాళి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మునుగోడు,14ఫిబ్రవరి,(ప్రభాతవార్త):




మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగాతమ తరగతి గదులలో విద్యార్థులకు ఉత్తమ బోధన చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదగోని భిక్షం గౌడ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనురాధ, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాములు

చండూరు/గట్టుప్పల,14ఫిబ్రవరి,(ప్రభాతవార్త): గట్టుప్పల తహసీల్దార్‌గా కె.రాములు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని అన్నారు. మండలంలోని ప్రజలు, ప్రజా ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.



# బంద్‌ను విజయవంతం చేయాలి

చిట్యాల, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 16న జరిగే కార్మికులు సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు చిట్యాల మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అరూరి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఎండి సలీం, జిట్ట నగేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# మునుకుంట్లలో యువత ర్యాలీ



కట్టంగూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న భారత్ జవాన్‌లపై జరిగిన మారణ హోమంలో అసువులు బాసిన అమరజవాన్లకు మునుకుంట్లలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముదుసు బిక్షపతి మాట్లాడుతూ దేశ రక్షణకు భారత్ జవాన్లు చేస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు.బిజెపితోనే దేశ రక్షణ సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో గుర్రి నరేష్, కడారి మల్లేష్, తెలగమల్ల యాదగిరి,నూకబత్తిని నారాయణ,ఇప్పలపల్లి రవి,చిలుముల వెంకన్న, పోషనబోయిన లింగస్వామి, రాహుల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి ధరఖాస్తుదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలి

చండూరు,14ఫిబ్రవరి,(ప్రభాతవార్త): చండూరు మున్సిపాలిటీలోని విద్యుత్ వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి ఉచిత విద్యుత్ అమలులో భాగంగా 200లోపు విద్యుత్ వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకానికి కావలసిన పత్రాలు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతోపాటు మొబైల్ నెంబర్‌ను మున్సిపల్ ఆఫీస్‌లోగాని, విద్యుత్ బిల్లు వసూలు కేంద్రంలోగాని విద్యుత్ సిబ్బందికి ఈ నెల 15వ తేదీలోగా అందజేసి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ లైన్‌మెన్ షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## నేరేడుచర్ల ఎంపిడివోగా డి.సోమసుందర్‌రెడ్డి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల నూతన ఎంపి డివోగా డి.సోమసుందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై నల్లగొండ జిల్లా నుంచి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎంపిడివో శంకరయ్య భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండల ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవలందిస్తానన్నారు.

## నూతన తహశిల్దార్‌గా బాధ్యతలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల నూతన తహశిల్దార్‌గా ఎల్.వెంకటేశ్వర్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.రీ పోస్టింగ్ ద్వారా ప్రస్తుత తహశిల్దార్‌గా ఉన్న పద్మ కనగల్ తహశిల్దార్‌గా బదిలీ అయ్యారు.నూతన తహశిల్దార్‌గా చార్జ్ తీసుకున్న వెంకటేశ్వర్ రావుకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు డా॥చిలుముల బాల్ రెడ్డి పాల్గొని వేడుకలలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించి మాట్లాడుతూ విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా ఎదగాలని భవిష్యత్తులో మంచిగా పేరు ప్రఖ్యాతలు తెలచ్చుకోవాలని అన్నారు.పాఠశాల కరెస్పాండెంట్ ట్రస్మా ట్రెజరర్ డా॥మట్ట చన్నయ్య గౌడ్ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తమ పాఠశాల ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మట్టా సబిత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త




గుధవారం వసంత పంచమి సందర్భంగా మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ ఆ ంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి సింధూర , పంచామృతాభ ఇషేకములు, అష్టోత్తర శతనామావళి, అర్చనలు, ఆకు పూజలు ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్చర్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజి గ్రామ సర్పంచ్ యల్లమ్మ శ్రీను, ఉపసర్పంచ్ భవాని నాగేష్, బొంగు ధనలక్ష్మి, కన్నెబోయిన అనిత, బొంగు వెంకటమ్మ, బెల్లి అయిలమ్మ, బోండ దేవేందర్ మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హోంగార్డు కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం

### అందించిన మంత్రి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పని చేస్తూ మంగళవారం మర్రిగూడ బైపాస్ వద్ద బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియరెన్స్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మొరుగు నవకిషోర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ అతని కుటుంబానికి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.బుధవారం అన్నెపర్తి గ్రామంలో ఆయన పార్థివ దేహాన్ని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మొహన్ రెడ్డి, మున్సిల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన 2 లక్షల నగదును అందజేశారు.వారి వెంట కౌని ్సలర్లు అంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు నివాళులు అర్పించిన ఎన్‌పిఎస్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



2019 సంవత్సరములో జమూ ్మకశ్మీర్‌లోని పూల్వామా ప్రాంతంలో భారత జవాన్లపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో వీరమరణం పొందిన భారత జవాన్లకు బుధవారం నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుంచి నల్లగొండ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎన్పీఎస్ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఐక్యరాజ్య సమితిలో స్పష్టమైన తీర్మానాని ్న ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్త సమస్యల్లో మతోన్మాద ఉగ్రవాదం తీవ్రస్థాయిలో పెరుగుతుందని ఉగ్రవాదాన్ని పూకటివేళ్ళతో కూల్చివేయకపోతే భవిష్యత్తులో మానవ మనుగడ కష్టమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోముల నాగరాజు, నడింపల్లి శ్రవణ్, గూడూరు అంజిరెడ్డి, పాలకూరి రమేశ్, జమాండ్ల నవీన్ రెడ్డి, కొప్పు ప్రవీణ్, గండికోట రాజు, కొరివి శంకర్, రాగిరి శివశంకర్, మునుకుంట్ల గణేష్, కన్నెబోయిన నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## భక్తుడు పొగొట్టుకున్న పర్స్‌ను అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు వెళ్ళేదారిలోని బొజ్జ పోతన్న పార్కింగ్ స్థలం వద్ద ఓ భక్తుడు తన పర్సు పొగొట్టుకోగా అదే ఏరియాలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కు అనుమానస్పందంగా కనిపించిన ఓ వ్యక్తి వద్ద పర్సు ఉన్నట్లు కనిపెట్టగా వెంటనే అట్టి పర్సును స్వాధీనం చేసుకుని పర్సులో ఉన్న ఆధార్, డ్రైవింగ్, పాన్ కార్డులపై ఉన్న ఆధారాలతో సంబంధిత వ్యక్తికి సమాచారం అందించారు. ఈ మేరకు బుధవారం డబ్బుతిమ్మాయపల్లికి చెందిన సూర్య కళాధర అనే వ్యక్తిని పిలిపించి పూర్తి ఆధారాలు, పూర్తి వివరాలు తెలుసుకుని పర్సు, అందులో ఉన్న 750 రూపాయల నగదును సంబంధిత వ్యక్తికి అందజేశారు.

## ఇంటి నుండి వెళ్ళిపోయిన తల్లి, కుమారుడిని అప్పగించిన బ్లూ కోర్టు సిబ్బంది

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత తన 14 ఏళ్ళ కుమారిడితో మంగళవారం రాత్రి ఇంటి నుండి వెళ్ళిపోగా ఆమె భర్త అర్ధరాత్రి 100 నెంబర్ కి ఫిర్యాదు చేయడంతో వెంటనే రంగంలోకి దిగిన మల్యాల బ్లూకోర్టుకు చెందిన కానిస్టేబుల్ ప్రసాద్, హోంగార్డ్ నర్సింగ్ లు సదరు వివాహిత సెల్ ఫోన్ ట్రాకింగ్ చేసి చాకచాక్యంతో ఆరా తీసి తల్లి, కుమారుడిని ఆచూకీ కనుక్కొని జగిత్యాల బస్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకుని వారి బంధువులకు అప్పగించారు.

## కొండగట్టు అంజన్నకు దర్శించుకున్న జగిత్యాల నూతన డిఎస్‌పి

మల్యాల, ప్రభాత వార్త:




ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిఎస్‌పిలను బదిలీ చేయగా నూతనంగా జగిత్యాల డిఎస్‌పిగా నియమితులైన డి. రఘు చందర్ బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈవో వెంకటేష్ ఆదరణలో శ్రీ స్వామివారిని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి తీర్థ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ దామోదర రెడ్డి, మల్యాల ఒకటవ ఎస్ఐ అబ్దుల్ రహీం, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మల్యాల ఎంపిడివో గా ఆవునూరి స్వాతి

మల్యాల, ప్రభాత వార్త:

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని 14 మంది ఎంపిడివోలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా మల్యాల మండలానికి ఎంపిడివోగా కరీంనగర్ జిల్లాకు చెందిన ఆవునూరి స్వాతి ని బదిలీ చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం మల్యాలలో బాధ్యతలు చేపట్టారు. కాగా ఇప్పటి వరకు సారంగాపూర్ నుండి డిప్యూటేషన్ పై మల్యాలలో ఎంపిడివోగా విధులు నిర్వహించిన వెంకటేశం సారంగాపూర్ కు బదిలీ అయ్యారు.

# సేవాలాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక

*జనగామ టౌన్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*



జనగామ నియోజకవర్గంలో నిర్వహించాల్సిన సేవాలాల్ జయంతి వేడుకలు ఈనెల 15నుంచి 20వ తేదీవరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా జనగామలో జయంతి వేడుకలను 20న నిర్వహిస్తామని గిరిజన నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకుని ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మూడు లక్ష్మణ్‌నాయక్, అధ్యక్షులుగా వాంకుడోతు అనిత, ప్రధాన కార్యదర్శిగా ధర్మభిక్షం, ఉపాధ్యక్షులుగా భూక్యచందునాయక్, కోశాధికారిగా బానోతు రవినాయక్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా కొర్ర రాజేందర్, కాలూరాం, లకావత్ నరేష్, కిరణ్, రంగయ్య, శంకర్, వాసునాయక్, హరిలాల్‌నాయక్, లచ్చీరామ్‌నాయక్, మిత్యానాయక్, భిక్షపతినాయక్, రఘు హరిచంద్‌నాయక్ ఉన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుగుతాయని సేవాలాల్ మహరాజ్ గొప్పతనం జాతికి తెలియాల్సి ఉందని అన్నారు. గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# గోపాల్‌నగర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా గణపురం నగేష్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గోపాల్‌నగర్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ వేయగా అధ్యక్షునిగా గణపురం నగేష్, ఉపాధ్యక్షులుగా నీల జంపయ్య, పిట్టల రాములు, ప్రధాన కార్యదర్శిగా పులుగం నాగభూషణం, కార్యదర్శిగా పస్తం తిరుపతయ్య, మామిడాల నరసింహులు, కోశాధికారిగా పోల బాలరాజు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా నీల నవీన్, మహిళా కమిటీ అధ్యక్షులుగా గంగరబోయిన రాజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా గోపాల్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ మాట్లాడుతూ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కలుపుకుపోతూ మండలంలోని గోపాల్‌నగర్ నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అత్యధిక ఓట్లు వేయించామని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంకా అధిక ఓట్లను వేయించే బాధ్యత మాదేనని తెలిపారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నల్లగోని బాలకిషన్‌గౌడ్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, నూకల బాల్‌రెడ్డి, బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, బండకింది హరిబాబు, నిడిగొండ శ్రీనివాస్, రామిని మదన్మోహన్, బత్తిని వెంకటేశ్‌గౌడ్, గార్లపాటి మహిపాల్‌రెడ్డి, గోపాల్‌నగర్ నాయకులు వల్లాల సత్యనారాయణ, యాదగిరి, కరుణాకర్, రామదాసు, నర్సింహులు, వద్ది ఎల్లయ్య, కిష్టయ్య, రాందాసు, యాదగిరి పాల్గొన్నారు.



# జనగామ ఏసీపీగా దామోదర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

*జనగామ టౌన్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*



జనగామ నూతన ఏసీపీగా ఎస్.ఆర్. దామోదర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జనగామ ఏసీపీగా పనిచేసిన కొత్త దేవేందర్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో జనగామ నూతన ఏసీపీగా దామోదర్‌రెడ్డి బాధ్యతలను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో అందరు సహకరించాలని కోరారు.

# మండల నూతన ఎస్ఐగా శ్వేత

*తరిగొప్పుల, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండల నూతన ఎస్ఐగా అయ్యల శ్వేత బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందుగా ఎస్ఐగా పనిచేసిన దూదిమెట్ల నరేష్ సాధారణ బదిలీపై వరంగల్ వెళ్లారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ శాంతిభద్రతల రక్షణ విషయంలో మండల ప్రజలు సహకరించాలని, అందుకు అనుగుణంగా తనవంతు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



ఈ నెల 16న గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఎం మండల నాయకులు కడియాల మనోహర్, సిఐటియు నాయకుడు బయ్య కుమార్ కోరారు. మండల కేంద్రంలోని వివిధ దుకాణాల యజమానులకు ఈ సమ్మెకు సహకరించాలని కోరుతూ బుధవారం కరపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం కొన్ని సరుకులపై అధిక పన్నులు విధించి సామాన్య మానవుడి నడ్డి విరుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క పండించిన పంట గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేయడం లాంటి ప్రజావ్యతిరేక విధానాలక పాల్పడడమే కాకుండా మోడీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే పంట బీమా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు రైతు కూలీ సంఘాలు కిసాన్ మోర్చా యువజన సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 16న గ్రామీణబంధు నిర్వహించడం జరుగుతుందని ఈ బందును అన్ని వ్యాపార వాణిజ్య సంఘాలు సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గంగారపు లింగయ్య, బుడిగ నారాయణస్వామి, ఇస్లావత్ రవి, మేరకుర్తి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఝాన్సీరెడ్డి

*పాలకుర్తి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఆస్పత్రిలో ప్రజల అవసరాల నిమిత్తం ఇంకా కావాల్సిన పనుల గురించి ఆరాతీసి వాటికి సహకరించేలా కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్లు విధులకు సమయానికి హాజరు కావాలని సూచించారు. మా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్నగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

*పాలకుర్తి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం పెద్దతండా కె గ్రామ వాస్తవ్యులు లావుడ్య సురేష్‌నాయక్ అనారోగ్యంతో మరణించగా సేవచేయాలని దృక్పథంతో మానవీయ కోణంతో వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి 50కేజీల బియ్యంతోపాటు రూ.2వేలు ఆర్థికసాయంను శ్రీ సంత్‌సేవాలాల్ మహరాజ్ ధర్మం పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందచేశారు. ట్రస్టు అధ్యక్షుడు బానోతు మహేందర్‌నాయక్, సభ్యులు భూక్య శ్రీనునాయక్, ట్రస్టు ఉపాధ్యక్షులు గుగులోతు వీరేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి లకావత్ వెంకట్‌నాయక్, సంయుక్త కార్యదర్శి లకావత్ నాగరాజు నాయక్, కోశాధికారి కునుసోత్ విజయ్ నాయక్, లావుడ్య దేవానాయక్, సీనియర్ నాయక్‌ధరావత్ యాకూబ్ నాయక్, బీఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు లావుడ్య లలిత దేవేందర్ నాయక్, కొండాపురం ఎంపీటీసీ శ్రీనునాయక్, బానోతు సురేందర్ నాయక్, ధరావత్ సంతోష్, బానోతు నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

*పాలకుర్తి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక

*నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గల ఆర్‌డిఎఫ్ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు మూడు ముఖేష్, బానోతు కళ్యాణి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా బుధవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరాలు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైయిర్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డుకు ఎంపిక అవడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరాలు కోఆర్డినేటర్ బాబురావు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యతోపాటు పురస్కారాన్ని నేర్పించే ఏకైక విద్యాసంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్ : ఏంఈఓ అరుంధతి



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: విద్యతోపాటు సంస్కారాన్ని నేర్పించే ఏకైక విద్యా సంస్థలు శ్రీ సరస్వతి శిశుమందిర్ లేనని నల్లగొండ ఎంఈఓ అరుంధతి తెలిపారు. బుధవారం వసంత పంకమి సందర్భంగా పట్టణంలోని రవీంద్ర నగర్ చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్నటువంటి శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో సరస్వతి పూజలు, అక్షరభ్యాస కార్యక్రమానికి ఎంఈఓ అరుంధతి, ఉమ్మడి జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచార సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి చిన్న పిల్లవాడు సెల్‌ఫోన్‌కి అలవాటు చేసుకుంటున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సరస్వతి శిశు మందిర్‌లో అన్ని స్కూల్ మాదిరిగా ఇంగ్లీష్ మీడియం విద్య ఉంటుందన్నారు. శిశు మందిర్‌లో నైతిక విలువలతో కూడిన సదాచారం అనే ఒక సబ్జెక్టు, విద్యా బుద్దులతో పాటు చిన్ననాటి నుండే విద్యార్థులకు నైతిక విలువలను ఆధ్యాత్మికత, యోగ, విద్యార్థి మంచి విలువలతో కూడినటువంటి విద్యను అందిస్తున్నటువంటి శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ సత్యం జి మాట్లాడుతూ నగరంలో శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో వసంత పంచమి అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వ హించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రధానా చార్యులు అనిత మాట్లాడుతూ దాదాపు 150 మంది పైన చిన్నా రులు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానా చార్యులు మాతాజీ కట్టా అనితా రెడ్డి, బోధన సిబ్బంది, సమితి అధ్యక్షులు దోసపాటి శ్రీనివాస్, కార్యదర్శి చిలుకూరి పరమాత్మ, కోశాధికారి పల్లెర్ల యాదగిరి, ప్రబంధకారిని అధ్యక్షులు మేడం ప్రభాకర్, కార్యదర్శి తిరందాస్ లక్ష్మినారాయణ, ఎడ్ల తిరుమలేష్, తోగోటి రమేష్‌చారి, గోవింద్ సుధాకర్, మిట్టపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయకుండా బహిరంగ సభలో శుద్ధ అబద్దాలు చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ : పల్లా వెంకట్‌రెడ్డి




నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి ఉండి నల్లగొండ జిల్లా ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కెసిఆర్ మంగళవారం నిర్వహించిన ఛలో నల్లగొండ బహిరంగ సభలో శుద్ధ అబద్దాలు చెప్పాడని సిపిఐ జాతీయ కమిటి సభ్యులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు కరువు కాటకాలతో ఉన్న నల్లగొండ జిల్లాకు పెండింగ్ ప్రాజెక్టుల కోసం దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణ వెల్లెంల, ఉదయ సముద్రం, నక్కలగండి ప్రాజెక్టు శంకుస్థాపన అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోనే జరిగినాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎస్ఎల్‌బిసి పక్కన పెట్టి కనీసం ఒక్క కిలోమీటర్స్ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వము పూర్తి చేయలేదని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని అస్పష్టంగా తయారుచేసి సంవత్సరాలు తరబడి సా గ ం తా గ ు నీ ర ం ఇవ్వకుండా మునుగోడు, దేవరకొండ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసి నేడు మళ్ళీ వచ్చి కెసిఆర్ బహిరంగ సభలో శుద్ధ అబద్దాలు మాట్లాడడని తీవ్రంగా ఖండించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తు దేశాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్పూ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేయ్యడాన్ని నిరసిస్తూ ఈనెల 16న జరుగు గ్రామీణ భారత్ బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్ల దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రావణ్‌కుమార్, బి. వెంకటరమణ, పబ్బు వీరస్వామి, ఆర్ అంజచారి, బంటు వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, గురిజ రామచంద్రం, టి. వెంకటేశ్వర్లు, గిరి, రమ తదితరులు పాల్గొన్నారు.

# నందగోపాల్ ట్రేడర్స్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని పివిఎన్ థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన నందగోపాల్ ట్రేడర్స్ ను బుధవారం నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణం అన్ని సౌకర్యాలతో, సుందర నగరంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. నందగోపాల్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ ఎం. సాయి కుమార్ మాట్లాడుతూ అన్ని రకాల పండుగలకు సంబంధించిన పూజా సామాగ్రి కిరాణా సామాన్లు హోల్ సేల్ ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎం. శ్రవణ్ కుమార్, రసూల్‌పూర్ మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న, మాజీ సర్పంచులు వెంకన్న, వెంకట్‌రెడ్డి, పద్మారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ జ్యూయలరీ ప్రారంభం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: నల్లగొండ పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో గల పూజిత అపార్ట్‌మెంట్ సమీపంలో బుధవారం ఎస్ఎస్ఆర్ జ్యూయలరీని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యూయలరీ దేవిశెట్టి సురేష్ బాబు మాట్లాడుతూ పట్టణంలో సరికొత్త ఆభరణాలతో మొట్టమొదటి 92.5 సిల్వర్ జ్యూయలరీ ప్రారంభిస్తున్న అన్నారు. మా వద్ద అన్ని రకాల అత్యధిక డిజైన్లతో 91.6 కేడియం హాల్‌మార్క్ బంగారు ఆభరణాలు వెండి వస్తువులను ఆర్డర్లపై తయారుచేసి ఇస్తామన్నారు. 92.5 సిల్వర్ జ్యూయలరీ 50వేల ఆపై కొనుగోలుపై ఆల్‌గ్రామ్ గోల్డ్ కాయిన్ ఉచితంగా మూడు రోజుల వరకు ఆఫర్ ఉందని తెలిపారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం సంపత్‌రెడ్డి, పాశం సత్యనారాయణరెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అడీషనల్ ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన బి.రాములు నాయక్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పిగా బి. రాములు నాయక్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అడీషనల్ ఎస్పిగా సంగారెడ్డిలో పని చేస్తూ నల్లగొండ అడీషనల్ ఎస్పి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పని చేస్తూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అడీషనల్ ఎస్పిని జిల్లా పోలీస్ అధికారులు స్వాగతం పలికారు.




# హోంగార్డు నవ కిషోర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి రూ. 2లక్షల ఆర్థిక సహాయం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తూ మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్డు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 2లక్షల ఆర్థిక సాయం చేశారు. అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం అన్నెపర్తిలోని మెరుగు నవ కిషోర్ పార్థివదేహాన్ని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ. 2లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్‌కుమార్, చిన్నాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత



**డిండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త;** అక్రమంగా తరలిస్తున్న ప్రజాపంపిణీ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు. ఈమేరకు ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి మండలంలోని కందుకూరు వద్ద బుధవారం తెల్లవారుజామున డిండి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదస్థితిలో ఆటలో అక్రమంగా తరలిస్తున్న 6క్వింటాళ్ల 50కెజిల ప్రజాపంపిణీ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న బియ్యంకేసులో పెద్దాపురం శ్రీశైలం, శారదమ్మ, కావలి మల్లేష్ తదితరుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ప్రజాపంపిణీ బియ్యాన్ని అక్రంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.




# శివ శివ శంకర భక్తవ శంకర....శంభో హరహర

**చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**

**ఉత్సవాలకు సర్వం సిద్ధం**

**అడుగడుగునా గట్టి బందోబస్తు**

**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగం**



**నార్కట్‌పల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లాకే తలమానికంగా నిలుస్తూ తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 14 నుండి 22 వరకు జరుగనున్నాయి .బ్రహ్మోత్సవాలకు అంకుర్పాణగా శుక్రవారం ఉదయం వేదోక్తంగా ప్రారంభమవుతాయి.16వ తేది శుక్రవారం రాత్రి అనగా తెల్లవారితే శనివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం శైవాగమన శాస్త్ర ప్రకారం అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందిని అప్రమత్తం చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా, భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయాలు కల్పించారు.దాదాపు 8-10 లక్షల మంది భక్తులు ఈ సారి బ్రహ్మోత్సవాలలో చెర్వుగట్టుకు వస్తారన్న అంచనాతో ప్రసాదాలు, మౌళిక వసతులను, భక్తులు గుట్టపై సేదతీరేందుకు షెడ్లను నిర్మంచడంతో పాటు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం, సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం





క్యూలైన్లు కూడా ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాదాల కొరత ఉండకుండా లడ్డూలను తయారు చేసి ఉంచినట్లు ఆలయ అధికారులు తెలిపారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చెర్వుగట్టు క్షేత్రానికి సమీపంలోనే పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు.స్వామి వారి కళ్యాణ వేదికను విద్యుత్ కాంతుల ధగధగలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.కళ్యాణ ఘట్టంలో మరో విశేషం శివసత్తుల విన్యాసాలు.సుదూర ప్రాంతాలనుండి కూడా శివసత్తులు ఇక్కడికి వచ్చి స్వామి వారిని కొలిచి తమ విన్యాసాలను ప్రదర్శిస్తారు.అగ్నిగండాలు, తెప్పోత్సవం, వాహనసేవలు,గ్రామోత్సవాలతో ఉత్సవ శోభ మరింతగా పెరుగుతుంది.బ్రహ్మోత్సవాల సందర్భంగా చెర్వుగట్టు రామలింగేశ్వరుని ఆలయం, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సుందర వర్ణాలతో , విద్యుత్ దీపాలతో అలంకరించారు.

**అధికారుల పర్యవేక్షణ**

జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి కూడా అసంఖ్యాక భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు, స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఇక్కడికి తరలి వస్తుండడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, ఆలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్, వివిధ శాఖల అధికారుల నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.కలెక్టర్ సూచనల మేరకు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పూర్తిగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు, స్థానిక ఎంపిడిఓ యాదగిరి ఆధ్వర్యంలో అన్ని మండలాల రెవెన్యూ సిబ్బందితో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

**భద్రత**

ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా భక్తుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఆలయ ప్రాంగణం, ఘాట్ రోడ్డు, మెట్ల ప్రాంగణం, అమ్మవారి ఆలయం నుండి యల్లారెడ్డిగూడెంలో గల ఆర్చి వరకు అవసరమైన అన్ని చోట్లలో సిసి కెమెరాలను అమర్చి పూర్తి భద్రతను కల్పించేందుకు జిల్లా డిఎస్పీ ఆధ్వర్యంలో డేగ కళ్ళనిఘాతో వందలమంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా డ్రోన్ కెమెరాలను కూడా ఉపయోగించి నిఘా పెడుతున్నట్లు సమాచారం.

**దేవాలయ కార్యనిర్వహణాధికారి : ఎస్.నవీన్**

బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తుల కొరకు అన్ని మౌళిక వసతులను, గదులను, ప్రసాదాలను ముందస్తుగానే ఏర్పాటు చేశామని, ఇతర దేవాలయాలనుండి డిప్యుటేషన్‌పై కూడా సిబ్బందిని రప్పించి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని దేవాలయ కార్యనిర్వాణాధికారి ఎస్.నవీన్ వివరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఇతర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎంపి బడుగు లింగయ్య యాదవ్ ,తదితర అతిరద మహారధులు, జిల్లా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు.పుష్కరిణిలో స్నానాలు అచరిండంలో ఇబ్బందులు తలెత్తకుండా షవర్లను కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.బ్రహ్మోత్సవాల ప్రచారం కోసం ప్రచార రధాలు గత వారం రోజులనుండి అన్ని గ్రామాలలో తిరుగుతున్నాయని ,



ముఖ్యమైన ప్రాంతాలలో ప్రచార ఆర్చీలను , ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశామని అన్నారు.భక్తుల కొరకు దేవాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ దాతృత్వాన్ని ప్రదర్శించి కార్యక్రమ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు















# ఘనంగా కళ్యాణ మహోత్సవ వేడుకలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని గుట్టపై వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని స్వామివారి 44వ వార్షికశాంతి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కలియుగ వరదుడిగా, కోరిన కోర్కెలు ఈడేర్చే భక్తవస్తలుడిగా కొలువై ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏడాది అనవాయితీగా నిర్వహించే కళ్యాణ మహోత్సవ క్షతువును తిరుమల తిరుపతి వైకానస అగమశాస్త్ర సాంప్రదాయం ప్రకారం గుంటూరుకు చెదిన పండితుడు బుర్ర అనంతా చార్యులు, వారి శిష్యబృందంచే కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. కళ్యాణాన్ని వీక్షించి పునీతులయ్యేందుకు వేలాదిగా భక్తులు తరలివ





చ్చారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

వలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు:

శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. జడ్‌పిటిసి తిప్పన విజయసింహారెడ్డి, బిఎల్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సాయిప్రసన్నకుమార్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు, అలయ కమిటి చైర్మన్ టి.శరత్‌బాబు, డాక్టర్ ప్రశాంత్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వల్లాస్ సుజాతసురేష్, అలయ కమిటి సభ్యులు రత్నగిరిరావు, రాంమూర్తి, చిల్లంచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ, రాంబాబు, కోటేశ్వర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ పట్టెం జ్యోతిశ్రీనివాస్‌యాదవ్, చిలకల మురళీయాదవ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ..నేరాలను అరికట్టేందుకు ప్రజలందరు సహకరించాలి

### మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ పిడిఎన్ ప్రసాద్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



శాంతిభద్రతల పరిరక్షణ. .నేరాలను అరికట్టేందుకు ప్రజ లు, ప్రజాప్రతినిధులందరూ సహ కరించాలని మిర్యాలగూడ ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ పి.ఎ ాగదు గ్గాప్రసాద్ అన్నారు. ఇక్కడ సిఐగా విధులు ాఘు వేందర్ బదిలీపై హైద్రాబాద్ వెళ్లడంతో అయ ాన స్థానంలో నల్లగొండలోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహి ాస్తున్న పి.ఎన్‌డి.ప్రసాద్ బదిలీపై మిర్యాలగూడ ఒన్‌టౌన్‌కు వ చ్చారు. నల్లగొండ సిసిఎస్ సిఐగా పధోన్నతి పొందారు..తనను కలిసి అభిన ందనలు తెలిపేందుకు వచ్చే వారు బొకేలు, శాలువాలు కాకుండా, పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్‌పుస్తకాలు, పెన్నులు తీసుక రావాలన్నారు.

## మిర్యాలగూడ డిఎల్పిఓగా రాఘవరావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారిగా రాఘవరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ధనావత్ ప్రతాప్‌నాయక్ యదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు బదిలీ కాగా అయన స్థానంలో సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ డిఎల్‌పిఒగా పనిచేస్తున్న రాఘవరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అందరి సహకారంతో పంచాయతీరాజ్ చట్టాలను అనుసరించి పనిచేస్తానన్నారు. అనంతరం అయనను కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కోడిరెక్క మధు, శ్రీకాంత్, సయ్యద్‌గులాంఅలీ తదితరులు అభినందించారు. అదే



విధంగా టిఎన్జీవోస్ అధ్వర్యంలో డిఎల్‌పిఒ రాఘవరావును జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు చింతల రవికుమార్, అసోసియేటెడ్ అధ్యక్షులు కోడిరెక్క రాజేందర్ అధ్వర్యంలోని సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గ్రామాలాభివృద్ధి

గోగువారిగూడెం(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమవుతుందని మిర్యాలగూడ మాజీ ఎంపిపి జిందా అన్నారు. మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) నిధుల నుండి రూ.5లక్షలు కేటాయించగా మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, వలసాని అర్జున్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యయాదవ్, ఊట్ల వెంకటేశ్వర్‌రావుతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శి చందర్‌నాయక్, మురళీమోహన్, సోమలింగంయాదవ్,నీరుడు అనిల్, కొండా సోమయ్య పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా: పట్టణ రెండవ సిఐ నాగార్జున

మిర్యాలగూడ,క్రైం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ టూటౌన్ పట్టణ సిఐగా పిన్నెని నాగార్జున బుధ ారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిఐగా పనిచేసిన నర్సిం హ్మారావు హైద్రాబాద్‌లోని ఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్లడ ంతో అయన స్థానంలో జిల్లా సైబర్ క్రైమ్‌బ్రాంచ్‌లో పనిచేస్తున్న నాగార్జున పట్టణ 2వ సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అందరి సహకారంతో రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కాపాడుతానని, అసాంఘీక కార్యక్రమాలను అణిచివేస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన సిఐకి సాదరంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.



## సాధనతో ప్రగతి సాధ్యం

నడిగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



స్థానిక సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం విజయాభవట్రస్ట్ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మానసిక వికాస నిపుణులు విజయాభవట్రస్ వ్యవస్థాపకులు చారుగుండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ సాధనతోనే ప్రగతి సాధ్యమని, భయం వీడితే విజయం సాధించవచ్చునన్నారు. పబ్లిక్ పరీక్షలు మంచిఫలితాల సాధన అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. భయాన్ని వీడి అత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధమవుతే విజయాలు సాధించవచ్చునన్నారు. జీవితంలో ఎదురయ్యే అపజయాలు విజయాలకు బాటలు వేస్తాయన్నారు. గొప్ప వ్యక్తుల విజయాల నుండి పాఠాలు నేర్చుకోవాలన్నారు. పరీక్షల్లో మార్కులు తక్కువగా వచ్చాయని వత్తిడికి గురికావద్దన్నారు. ఆసక్తితో విద్యను కొనసాగించాలన్నారు. కాలం విలువైందని, వృధా చేయవద్దన్నారు. బాలికలకు అభిరుచి పరీక్షలు నిర్వహించి ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థల సిఇఒ ఎస్.శ్రీనివాస్‌రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ ధనవిజయలక్ష్మి, వైస్‌ప్రిన్సిపల్ ఎం.వసంత, లెక్చరర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పిజిటి ఫలితాల్లో పట్టణ వాసి స్టేట్ ఫస్ట్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 2023 గురుకుల పిజిటి ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని ఈద ులగూడెంకు చెందిన సోమిరె డి జాన్‌రె డ్డి( హాల్‌టికెట్‌నెం:2 301026630) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. గురుకులాల ఇంగ్లీష్ విభాగంలో జాన్‌రెడ్డికి స్టేట్ ఫస్ట్‌ర్యాంక్ వచ్చింది. పట్టణవాసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పలువురు అభ్యం ర్థులు విద్యావేత్తలు అభిన ందనలు తెలిపారు.



## ద్విచక్రవాహనం ఢీ: వ్యక్తికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వేములపల్లి మండలం శెట్టిపాలెం వద్ద ఉన్న లక్ష్మీమోడరన్ రైస్‌మిల్‌లో రైస్ బ్యాగుల స్టిచ్చింగ్ వర్క్‌ను ముగించుకొని టీవిఎస్ఎక్స్ ఎల్ ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరిన రాపోలు మహేష్‌ను స్థానిక తడకమళ్ల క్రాస్‌రోడ్డు వద్ద సిబిజెడ్ బైక్‌పై భరత్ అనే యువకుడు రాంగ్‌రూట్లో వచ్చి ఢీకొట్టగా సుమారు 55 ఏళ్ల వయస్సు ఉన్న మహేష్ తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ఉన్నాయి. పట్టణంలోని సీతారాంపురంలో నివాసముండే రాపోలు మహేష్ రోజు మాదిరిగానే ఇక్కడ శెట్టిపాలెం రైస్‌మిల్లులో పనులు పూర్తయ్యాక ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో బైక్‌పై భరత్ అతివేగంగా వచ్చి టీవిఎస్ఎక్స్‌ఎల్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో మహేష్ తలకు తీవ్రగాయాలు కాగా కుటుంబ సభ్యులు అతనిని మెరుగైన వైద్యం నిమిత్తం ..హైద్రాబాద్ మలక్‌పేట యశోదకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు.




# కార్గో పార్సిల్,కొరియర్ సర్వీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గో పార్సిల్,కొరియర్ సర్వీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని టిఎస్ ఆర్టీసి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జానీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వినాయక స్టీల్ దుకాణం నందు ఏర్పాటు చేసిన కార్గో పార్సిల్,కొరియర్ సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాలనుండి సుదూర ప్రాంతాలకు మీ వస్తువులను పార్సిల్‌లను త్వరగా చేర్చేందుకు మండల కేంద్రంలో సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని,ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి తక్కువ ధరలో మీ విలువైన వస్తువులను సుదూర ప్రాంతాలకు పంపించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ విషయమై కాంటాక్ట్ పర్సన్ ఎర్రోజు నాగేంద్రచారి (9701252097)ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ


కార్యక్రమంలో పవన్, లింగయ్య, శ్రీను, లోకేష్, పరమేష్, లింగాచారి, భరత్, తదితరులు ఉన్నారు.

## చిన్నపిల్లలు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని తాగించాలి

నూతనకల్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చిన్నపిల్లలు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని తాగించి, వారిని రేచీకటి బారినుండి కాపాడాలని ఏఎన్ఎం జ్యోతి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని తాగించి వ్యాధి నిరోధక టీకాలు వేసి అనంతరం మాట్లాడుతూ ఈ ద్రావణాన్ని 9 నెలలనుండి 5 సంవత్సరాల వయసుగల పిల్లలకు తాగించవచ్చని, 9 నెలలనుండి 12 నెలల వరకు 1ఎంఎల్ , 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు 2ఎంఎల్ ద్రావణాన్ని తాగించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో తారమ్మ, మొగుళ్ల రాజేశ్వరి, దేవిరెడ్డి రేణుక, సంతోష, నాగలక్ష్మి,రహీమా, తదితరులు పాల్గొన్నారు.

## టెంట్‌హౌజ్, ఫ్లవర్ డెకరేషన్ షాప్‌ను ప్రారంభించిన

### మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చందంపేట మండలంలో పోలేపల్లి గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ డిజె,టెంట్‌హౌజ్, ఫ్లవర్ డెకరేషన్ షాప్‌ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ ఏలేష్, తరి గోవర్ధన్, అందుగుల సైదులు ,విజయ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడివోగా వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



పెన్‌పహాడ్ నూతన ఎంపిడివోగా జె.వెంకటేశ్వర్‌రావు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఎంపిడివోల బదిలీల్లో భాగంగా నల్లగొండ జిల్లా మర్రిగూడలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్‌రావు బదిలీపై ఇక్కడికి విచ్చేశారు. గతంలో మండలంలో ఎంపిడివోగా విధులు నిర్వహించిన టి.వెంకటాచారి ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా వనపర్తి మండలానికి బదిలీపై వెళ్లారు.పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్‌రావుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని,అందరూ సహకరిస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడివోగా సునీత

నూతనకల్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల నూతన ఎంపిడిఓగా పి.సునిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పని చేస్తున్న ఇందిరా మోటకొండూరుకు బదిలీకాగా, కట్టంగూరులో పని చేస్తున్న సునిత బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా నూతన ఎంపిడివోకు ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి ,సూపరింటెంట్ రామకృష్ణ,ఎంపివో శశికళ,ఎపివో శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.అనంతరం ఎంపిడివో సునీత మాట్లాడుతూ మండల అభివృద్ధికి,మండలంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు.అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తనకు సహకరించాలని కోరారు.

## భారత్ బంద్‌కు సహకరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త




వాణిజ్య వ్యాపారసంస్థలు, ప్రభుత్వ బ్యాంకులు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు భారత్ బంద్‌కు మద్దతు తెలియజేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. బుధ వారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్‌ని, అలాగే పలు ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు, అఖిలపక్ష నాయకులు కలిసి ఫిబ్రవ రి 16న బంద్‌కు సహకరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న అఖిల కార్మిక సంఘాల బంద్‌కు సహకరించాలని కోరారు. గత 10సంవత్సరాలుగా దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అనేక ప్రభుత్వరంగ సంస్థలను, కార్పోరేట్ శక్తులను అంటగడుతున్నారని విమర్శించారు. అంబానీ, అదానిలాంటి సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్మిక, కర్షక రైతు హక్కులకోసం జరిగే బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మద్దతు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో అఖిలపక్ష నాయకులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, బెల్లంకొండ గురవయ్య, రేపా కుల మురళి, గూడెపు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈవో భిక్షపతి

నాంపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నాంపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి బుధవారం ఆకస్మికంగా సందర్శించించారు.విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియలు,పాఠశాలలో సమకూర్చుతున్న సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను బట్టి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, రక్షణ విషయంలో సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని అన్నారు. 10జిపిఏ సాధించే దిశగా విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వాలని బోధన సిబ్బందికి సూచించారు.విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మార్గ నిర్దేశకం చేశారు.ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ,పిజిసిఆర్‌టిలు మల్లీశ్వరి, రేవతమ్మ, మమత, సిఆర్‌టిలు శ్రీలత, లలితవాణి, జానీబేగం, రేవతి,క్రాఫ్ట్ టీచర్ ఆరుద్ర,బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంతులాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

పెన్‌పహాడ్,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:
నేడు మండలంలోని అన్ని గిరిజన తండాల్లో సేవ సంతులాల్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులు భూక్యా రాజు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సేవా సంతులాల్ మహారాజ్ గిరిజనసుల అభివృద్ధి కోసం కృషి చేసిన మహా నాయకుడు అని,ఆయన జయంతికి గిరిజన ఉద్యోగులకు ప్రభుత్వం సెలవు ప్రకటించడం శుభ పరిణామం అన్నారు.ఈ జయంతి సందర్భంగా తండాల్లో గిరిజన ప్రజలు భోగి పండుగను జరుపుకోవాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవాలన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**-స్వస్తి వాచనంతో ప్రారంభమై గణపతి పూజ, దేవతా ఆహ్వానము, నగర సంకీర్తన, ఎదుర్కోలు, శ్రీ స్వామివారి కళ్యాణం, పల్లకీ సేవ, వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాద వితరణతో ముగిసిన ఉత్సవాలు**





*రాజాపేట ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన రాజాపేటలోని మహిమగల కోరిన కోరికలు తీర్చే అతిపురాతన ఆలయంగా విరాజిల్లుతున్న శ్రీ రామకృష్ణ సాయి మందిరం 19వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ వసంత సాయి మందిరం 19వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ వసంత పంచమి ప్రత్యేక పూజా కార్యక్రమాలు బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ప్రాంమంతా ఆధ్యాత్మిక నామస్మరణతో, వేదమంత్రోచ్చారణలతో మార్మోగింది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహించారు. ఈయన వెంట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం పూజారి మహంత్ మఠంల రామేశ్వర్ దాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకొని దేవతామూర్తుల దర్శనాలు చేసుకొని జన్మ ధన్యంగా భావించారు. మొదటగా స్వస్తినాచనంతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. దేవత ఆహ్వానం, ఉత్సవ విగ్రహాలకు పంచ ామృతాభిషేకాలు, పల్లకి సేవ, నగర సంకీర్తన, శ్రీ సీతారామచంద్రస్వామి దేవతామూర్తుల ఎదుర్కోలు మహోత్సవం, కళ్యాణోత్సవం, మంత్రోచ్చారణలతో భక్తుల జయ జయ ద్వానాల మధ్య బ్యాండుమేళాలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవారల కళ్యాణోత్సవంలో అతి ముఖ్య ఘట్టాలైన జంద్యోపవేతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, మధుపర్కం ఇత్యాధి విశేష కార్యక్రమాలను భక్తులు చూచి తరించి స్వామి అమ్మవార్ల నామస్మరణతో జన్మధన్యంగా భావించారు. మహిళలు ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. క్షేత్రపాలక ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. బలిహరణం ఇతర కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో వూట్కూరు రమేష్ గౌడ్ అనిత పుణ్య దంపతులు, బీరు శ్రీనివాసులు భాగ్యలక్ష్మి పుణ్య దంపతులు పాల్గొన్నారు. విశేష పూజలలో రాజా మాజీ సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, తాజా మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్తా, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, నంగునూరు రాజేశ్వర్, లంగారి సిద్ధయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, ఎర్ర గోకుల జస్వంత్, నమిల బాలకిషన్, బల్ల బద్రీనారాయణ, బీరప్ప, బెజిగం లింగమూర్తి, నంగునూరు కృష్ణమూర్తి, బుడుమ సత్యనారాయణ పద్మ, ఉప్పల శ్రీనివాసులు అన్నపూర్ణ, నాల్ల శేఖర్ పద్మ, ఉప్పల రమేష్, మార్త జగదీశ్వర్ జయశ్రీ, బెజుగం శ్రీనివాసులు రాజేశ్వరి, సరిత, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి, ఇమ్మడి నర్సింలు, పెద్ది సంతోష్ సంతోషిని, బెజుగం సత్యనారాయణ అన్నపూర్ణ, దంపతులు పాల్గొన్నారు. ఉత్సవ విగ్రహాల అబిషేకాలలో భక్తులందరూ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమ దాతలుగా పుల్లూరు ఉపేందర్, వూట్కూరి రమేష్, బెజగం రాజేశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, బుడుమ సత్యనారాయణ, నంగునూరు సత్యనారాయణ, ఉప్పల రామలక్ష్మి, బెజగం శ్రీనివాసులు అందజేయగా దాతలను నిర్వాహకులు అభినందించారు. పుల్లూరి శ్రీనివాసులు, బుడుమ నిశాంత్, వినీత్, రేగు సిద్ధులు పూజల్లో పాల్గొన్నారు. ఈ విశేష కార్యక్రమాల సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు, పూలమాలలతో అందంగా అలంకరించారు. ప్రజల క్షేమం, గ్రామాల అభివృద్ధి, అందరికీ ఆరోగ్యం కోరుతూ ఈ పూజలు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులందరికీ అర్చక స్వాములు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో విశేష, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల పాల్గొన్న వారు ప్రత్యేకంగా అభినందించారు.

## ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షునికి సన్మానం

*నాగారం ప్రభాతవార్త:*



ఇటీవల సూర్యాపేట జిల్లా నూతన ఐఎన్‌టియుసి అధ్యక్షుడిగా ఎన్నికైన నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫణిగిరి గ్రామం నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా ఎదగడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు, పానుగంటి నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, నాగు వెంకన్న, లక్ష్మీకాంత్, శేఖర్ రెడ్డి, సత్తయ్య, గట్టు రవి, మందుల వెంకన్న, శ్రీను, బాలరాజు, లింగయ్య, రమేష్, అశోక్, బాబేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*




అడ్డగూడూరు నూతన ఎంపీడీవోగా పి.శంకరయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న చంద్రమౌళి నల్లగొండకు బదిలీ కాగా సూర్యాపేటలో పనిచేస్తున్న శంకరయ్య అడ్డగూడూరుకి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓకు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శిలు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

## తుంగతుర్తి నూతన ఎంపీడీవోగా శేషుకుమార్ బాధ్యతలు స్వీకరణ

*తుంగతుర్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*
తుంగతుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కె.శేషు కుమార్ గతంలో ఈయన నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం నుండి బదిలీపై తుంగతుర్తి మండలంకు వచ్చారు. ప్రస్తుత ఎంపీడీవో ఎ.భీంసింగ్ చార్జ్ అప్పగించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.






## మోటకొండూర్ ఎంపీడీఓగా ఇందిర

*మోటకొండూర్ ప్రభాతవార్త:*
మండల ఎంపీడీఓగా ఇందిర బదిలీపై సూర్యపేట జిల్లా నుండి మోటకొండూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ వీరాస్వామి మ హబ రాబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు



## నూతన ఎంపీడీఓగా రాపర్తి భాస్కర్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*
భూదాన్ పోచంపల్లి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో బాలశంకర్ బదిలీపై రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఎంపీడీవోగా వెళ్లారు..



## నూతన ఎమ్మార్వోగా బేగంపేట శ్రీకాంత్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*
భూదాన్ పోచంపల్లి నూతన ఎమ్మార్వోగా బేగంపేట శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న ఎమ్మార్వో వీరబాయి బదిలీపై హైదరాబాద్ జిల్లాకు వెళ్లారు.



## తుర్కపల్లి ఎంపీడీవోగా ఝాన్సీ లక్ష్మీబాయి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
తుర్కపల్లి మండల నూతన ఎంపీడీవోగా ఝాన్సీ లక్ష్మీబాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి పూర్తి బాధ్యతలు ఆమెకు అప్పగించారు.



సాధారణ లోక్ సభ 2న24 ఎన్నికల దృశ్య తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలోని ఎంపీడీవోలను బదిలీ చేశారు. బదిలీ సందర్భంగా నూతన ఎంపీడీవోలకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, టైపిస్ట్ మెరుగు సుదర్శన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ నూతన ఎంపీడీఓగా డి.జితేందర్ రెడ్డి

*వలిగొండ ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బదిలీల్లో భాగంగా వలిగొండ మండల నూతన డి.జి తే ందర్‌రెడ్డి బుధ వారం పదవి బాధ్యతలు చేపట్టారు. నల్గొండ జిల్లా మద్గులపల్లి మండలం ఇక్కడికి రావడం జరిగింది.



## శాలిగౌరారం నూతన తహసిల్దార్ అన్వర్

*శాలిగౌరారం ప్రభాతవార్త:*
శాలిగౌరారం మండల నూతన తహసిల్దార్‌గా ఎండి.అన్వర్ బుధ వారం బాధ్యతలు చేపట్టారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.



# ఘనంగా మహాసౌరయాగ మహోత్సవం



మేళ్లచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం త్రిచమహాసౌరఅరుణ ద్వాదశావరణ పూర్వక మహాసౌరయాగ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. హోమములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్య లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కతోలిక విశ్వాసులు పశ్చాత్తాప గుణాన్ని కలిగి ఉండాలి

## - విచారణ గురువులు ఫాదర్ మరయ్య

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కతోలిక విశ్వాసులు తమ పొరుగువారిపట్ల ప్రేమ, దయ, సహనం కలిగి ఉండాలని హుజూర్‌నగర్ సెయింట్ జోసెఫ్ విచారణ గురువులు ఫాదర్ మరయ్య అన్నారు. విభూది బుధవారాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రత్యేక దివ్య పూజాబలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ మరయ్య మాట్లాడుతూ బుధవారం నుండి ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయని కతోలికులు గుడ్ ఫ్రైడే వరకు 40రోజులు తపస్సు కాలాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాన్ని ఆచరిస్తూ గడపాలని తెలిపారు. ఈ తపస్సు కాలంలో పేదవారికి దాన ధర్మాలు చేయాలని, ప్రతి బుధ, శుక్రవారాల్లో పవిత్ర శిలువ మార్గంలో పాల్గొనాలని సూచించారు. పాపాలు చేయని మానవుడంటూ ఉండడని చేసిన పాపాలకు పశ్చాత్తాప పడాలని తెలిపారు. పవిత్రమైన ఈ తపస్సు కాలంలో జపమాలను పఠిస్తూ క్రీస్తు దీవెనలు పొందాలని తెలిపారు. అనంతరం భక్తులకు నుదిటిపై విభూది



ధారణ చేశారు. ఈ కార్య క్రమంలో సిస్టర్స్ అన్నామేరి, పుష్ప, జానకి, బాలసుందరి, ఆరోగ్యమ్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హైకోర్ట్ జడ్జిల రాకపై బార్ అసోసియేషన్ సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లో ఏర్పాటైన జూనియర్ సివిల్ జడ్జి అదనపు కోర్టు ప్రారంభోత్సవానికి మార్చి 16న రానున్న హైకోర్ట్ జడ్జిల రాక విషయమై బుధవారం హుజూర్‌నగర్ కోర్టులో ఉన్న బార్ అసోసియేషన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయవాదులకు ఆటలపోటీల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే హుజూర్‌నగర్‌లో ఏర్పాటైన జూనియర్ సివిల్ జడ్జి అదనపు కోర్టు ప్రారంభోత్సవాన్ని మార్చి 16న నిర్వహించి ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు హైకోర్ట్ న్యాయమూర్తులచే బహుమతుల ప్రదానం, న్యాయమూర్తులకు సన్మాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులకు ఆయన ఆదే శాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ,



చెనగాని యాదగిరి, మద్దుల నాగేశ్వ రరావు, సుందర రాఘవరావు, కమతం నాగార్జున, ప్రవీణ్‌కుమార్, నవీన్, కొట్టు సురేష్, రమణారెడ్డి, అంజయ్య, పాలేటి శ్రీనివాసరావు, ప్రదీప్తి, క్రాంతికుమార్, వెంకటేష్, రామలక్ష్మారెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానసరస్వతి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో వెంచేసియున్న శ్రీజ్ఞానసరస్వతి దేవాలయం బుధవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారిని పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే అమ్మవారిని . వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు పొట్లు ముత్త సోమలక్ష్మి, కమిటీ సభ్యులు మంత్రిప్రగడ శ్రీలత, అట్లూరి మంజుల, శోభ, సుజాత, జానకి, ఆండాలు, పద్మలక్ష్మి, వసంత, శైలజ, మంజుల, సుజాత,పద్మ, గౌతమి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీ బడ్జెట్ సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి బడ్జెట్ సమావేశం హుజూర్‌నగర్ వ బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, మున్సిపాల్టీ కౌన్సిలర్లు ఈ సమావేశంలో పాల్గొని 2024- 25 అంచనా ఆదాయ వ్యయాలను నిర్ణయించారు. మొత్తం ఆదాయం రూ.21కోట్ల 45లక్షలు కాగా వీటిలో సాధారణ పరిపాలన, సిబ్బంది జీతభత్యాలకోసం రూ.2కోట్ల 82లక్షల 90వేలు, ఇంజనీరింగ్, మంచినీటి సరఫరా కోసం రూ.2కోట్ల 36లక్షలు, శానిటేషన్, ప్రజారోగ్యం, కార్మిక సిబ్బంది ఖర్చుల కోసం రూ.కోటి 50లక్షల 10వేలు కేటాయించారు. అలాగే పట్టణ ప్రణాళిక విభాగాల కోసం రూ.3కోట్లు, గ్రీన్ బడ్జెట్ కింద రూ.1కోటి 8లక్షలు, డిపాజిట్ల కోసం రూ.2కోట్ల 5లక్షలు,ప్రభుత్వ గ్రాంట్లు రూ.13కోట్ల 40లక్షలుగా నిర్ణయించి తీర్మానం ఆమోదించారు.




# వృధాగా ఉన్న రైతువేదికలను ఉపయోగంలోకి తేవాలి

## - ధూళిపాల ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా వృధాగా ఉన్న రైతు వేదికలను ఉపయోగంలోకి తేవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్య.కా.సం. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామపంచాయితీలలో కోట్లాది రూపాయలు వెచ్చించి గత ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించిందని ప్రస్తుతం అవన్నీ నిరుపయోగంగా పడి ఉన్నాయని తెలిపారు. వాటిని ఏదో విధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు, వ్యవసాయ కూలీల సంబంధించిన పెళ్లిళ్ల లాంటి ఫంక్షన్లకు నామమాత్రపు కిరాయిలువెల్లించి అట్టి రైతు వేదికలను మినీ ఫంక్షన్ హాళ్లలాగా మారిస్తే అటు ప్రజలకు తక్కువ కిరాయిలో ఫంక్షన్‌హాల్స్ వారి వారి గ్రామాలలో అందుబాటులో ఉంటాయని సూచించారు. అలాగే ప్రభుత్వానికి కూడా కొంత ఆదాయం లభిస్తుందన్నారు. రైతు వేదికలను గ్రామపంచాయితీలకు అనుబంధంగా మార్చి పంచాయితీరాజ్ సెక్రటరీ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

# ఈనెల 20న టియుడబ్ల్యుజె, ఐజెయు సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఫిబ్రవరి 20న తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10గంటలకు జరిగే సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యుజె, ఐజెయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లావ్యాప్తంగా జర్నలిస్ట్‌లు తరలిరావాలని టియుడబ్ల్యుజె, ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి, శంకరమంచి రవీందర్‌శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్‌కుమార్, జర్నలిస్ట్‌లపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బాదె రాము, కోదాటి విక్రమరావులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్ట్‌ల హక్కులకోసం టియుడబ్ల్యుజె, ఐజెయు అహర్నిశలు కృషి చేస్తు ందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టియుడబ్ల్యుజె, ఐజెయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ, ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లా శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. జర్నలిస్ట్‌లు కూడా సకాలంలో సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా వసంత పంచమి ఉత్సవం

మేళ్లచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వసంత పంచమి ఉత్సవాలు, శ్రీసరస్వతిదేవి అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు,హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 19 బస్తాల పిడిఎస్ బియ్యం, 26 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

దామరచర్ల మండలంలోని కెజిఆర్‌కాలనీలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 19 బస్తాల ప్రజాపంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్‌సప్లయ్ డిటి జావిద్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ



మండలంలోని కెజిఆర్ కాలనీకి చెందిన రమావత్ లలిత లబ్దిదారుల నుండి బియ్యాన్ని సేకరించి ఇంట్లో నిల్వ చేయగా పక్కా సమాచారంతో జిల్లా



పౌరసరఫరాలశాఖాధికారి వెంకటేశ్వర్లు అదేశాల మేరకు దాడి చేసి బియ్యానిన స్వాధీనం చేసుకొని ఎంఎల్ఎస్‌పాయింట్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు 6-ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరో సంఘటనలో దామరచర్ల మండల కేంద్రంలో వివిధ హోటళ్లు, దుకాణాలపై దాడులు చేసి అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపారానికి వినియోగిస్తున్న 26 సిలిండర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా బొడ్రాయి పునఃప్రతిష్ట భూమి పూజ

ఆత్మకూరు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో బుధవారం బొడ్రాయి స్థాపనకు భూమి పూజ నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య వేద బ్రాహ్మణుల సహాయంతో గ్రామంలోని యువకులు, విద్యావంతులు, అన్ని కుల సంఘాల పెద్దలు ఉదయాన్నే ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన మహోత్సవానికి మంత్రి మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. వేదబ్రాహ్మణుల ఆశీర్వాదంతో బొప్పారం గ్రామం సుఖశాంతులతో ,సౌభాగ్యాలు, పాడిపంటలతో విలసిల్లాలని గ్రామస్తులందరూ కోరుతూ ఘనంగా ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడినడ, టిపిసిసి రాష్ట్ర నాయకులు బాషాపంగ్ భాస్కర్,బొడ్రాయి కమిటి చైర్మన్ నల్లు ఉపేందర్‌రెడ్డి,వైస్ చైర్మన్ గోపగాని



పెద్ద వెంన్న గౌడ్, కమిటి సభ్యులు,గ్రామ ప్రజలు,యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

మోతె,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులతో బుధవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సిసి రోడ్డు పనులకు, వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

వసంత పంచమి వేడుకలు బుధవారం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి జన్మదినము సందర్భంగా యాదాద్రి పాతగుట్ట రోడ్ శ్రీ షిరిడి సాయి మందిరంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా గుడిలో అభిషేకం, కుంకుమార్చన, అక్షరా భ్యాసములు నిర్వహించారు.



## ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ హసీం

ఆత్మకూరు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మహ్మద్ హసీం బుధవారం బాధ్యతలు చేపట్టారు.గత మూడేళ్లుగా మండలంలో పనిచేసిన ఎంపిడివో మన్సూర్ నాయక్ ఇటీవల సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆ స్థానంలో మహ్మద్ హసీం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో మహ్మద్ హసీంను మండల పరిషత్ సిబ్బంది ఎంపివో సంజీవ,ఏపివో ఈశ్వర్,దయాకర్‌రెడ్డి, ప్రసాద్, స్వామి, హనీఫ్‌లు శాలువాలు ,పుష్పగుచ్చాలతో సన్మానించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తుండగా జరిమానా

మోతె,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని మామిల్లగూడెం వద్ద క్వారీ నుంచి అక్రమంగా మట్టి తవ్వి వెంచర్లకు తరలిస్తుండగా, స్థానికుల సమాచారంతో బుధవారం తహసీల్దార్ ప్రకాష్‌రావు వాహనాలను పట్టుకొని జరిమానా విధించారు. పట్టుకున్న వాహనాలకు 50వేల జరిమానా విధించారు. క్వారీలో పని చేస్తున్న రెండు కంప్రెషర్ ట్రాక్టర్లు, మరో భారీ యంత్రంను స్వాధీనం చేసుకొని క్వారీలో విచారణ పూర్తయ్యేవరకు






## మేళ్లచెరువు ఎంపిడివోగా ఖాజాఅజ్గర్ అలీ

మేళ్లచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నూ తన ఎంపిడివోగా నల్లగొండ జిల్లా నుంచి వచ్చిన ఖాజాఅజ్గర్ అలీ బాధ్యతలు చేపట్టారు. మండలంలోనిఅన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ, ప్రజా సంక్షేమ పథకాలను సక్రమంగా లబ్ది దారులకు అందించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటానని అన్నారు. ఇక్కడ ఎంపిడివోగా పని చేస్తున్న మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఇంఛార్జ్ ఎంపిడివో సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమిస్తేనే విజయాలు సొంతమవుతాయి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఒత్తిడిని అధిగమిస్తేనే విజయాలు సొంతమవుతాయని మోటివేషనల్ స్పీకర్ హెచ్.అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఎండిఆర్ హైస్కూల్ నం దు ఈరోజు 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల సందర్భంగా మోటివేషనల్ కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చదువు కేవలం ఒక్క మార్కులకోసమే కాదని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. పొరపాట్లు జరిగినపుడు క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దనిపేర్కొ న్నారు. ఇపుడు విద్యార్థులు వ్యసనాలు, డ్రగ్స్‌లాంటి చెడు బాటలు పడుతున్నారని, వాటికి దూరంగా ఉంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్ణయించిన లక్ష్యాలు చేరుకొని రాణించాలన్నారు. 10వ తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి టెన్షన్ పడకుండా ప్రశాంతంగా ఈ 35రోజులు మనసును లగ్నంచేసుకొని చదివితే ఖచ్చితంగా మీరు అనుకున్న లక్ష్యాలు సాధ్యమని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్య క్రమంలో ఎండిఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవోపి నర్సిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

మోతె,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ఎన్నికల బదిలీల్లో భాగంగా తహసీల్దార్ ప్రకాష్‌రావు జనగాం జిల్లాకు బదిలీ కాగా, బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఉద్యోగ విధుల్లో తనకు సహకరించిన సిబ్బంది, మండల ప్రజలకు,నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.డిప్యూటి తహసీల్దార్ సూరయ్య, కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ - ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా స్థాయి కబడ్డీ ఖేలో ఇండియా సెంటర్ బుధవారం ఉదయం భూపాలపల్లి పట్టణంలోని క్రిష్ణకాలనీలో గల అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ ఖేలో ఇండియా సెంటర్‌ను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..జిల్లాలోని విద్యార్థులు, క్రీడాకారులు చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీలో రాణించాలని కోరారు. విద్యార్థులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటే వారు చదువులలో కూడా ఉత్సాహంగా రాణించగలుగుతారని తెలిపారు. సింగరేణి మేనేజర్, సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్‌కి గ్రౌండ్ పర్మిషన్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పరస్య శ్రీనివాస్, ఖేలో ఇండియా సెంటర్ కోచ్ చల్లా శ్రీనివాస్, పిఈటి రాజు, ఐశ్వర్య, క్రిష్ణ, సుమారు 70మంది క్రీడాకారులు, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా నారాయణ రావు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా ఆశాలత ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉత్తర్వుల్లో బదిలీ అయ్యింది. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన పంచాయతీ అధికారిగా వి.నారాయణ రావు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను వారు పుష్పం గుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వారివెంట డిఎల్‌పిఓ ఎం.వీరభద్రయ్య ఉన్నారు.

## బీజేపీ జిల్లా పగ్గాలు చేపట్టిన ఏడునూతుల

- మాజీ ఎమ్మెల్యే సమక్షములో

బాధ్యతల స్వీకరించిన నిషీదర్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఏడునూతుల నిషీదర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారారావు చేతుల మీదుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు బాధ్యత అప్పగించిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు అన్నారు. పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలా.. అందరిని కలుపుకొని పోతూ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రధాని నరేంద్రమోదీని మూడోసారి విజయం వరించేలా ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని కోరారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంపై జెండా ఆవిష్కరించిన గండ్ర జ్యోతి

-సంకల్పించి చేసిన యాత్ర

ఎన్నో జన్మల పుణ్యం : గండ్ర జ్యోతి



భూపాలపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

భూపాలపల్లి మంజూరునగర్‌లో లోక కళ్యాణార్థం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, గండ్ర జ్యోతి దంపతులు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణాంతరం, స్వామి వారి ప్రతిష్టాపన అనంతరం వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతి భూపాలపల్లి నుండి తిరుమల తిరుపతి వాసుడు శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధికి వస్తానని సంకల్పించుకుని జనవరి 20న భూపాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి బయలు దేరిన గండ్ర జ్యోతి వెంకన్న స్వామి కొండకు చేరుకొని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని అక్కడి నుండి తనతో తీసుకెళ్లిన జెండాను స్వామి వారి పాదాల వద్ద ఉంచిన జెండాను తీసుకు వచ్చి భూపాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంపై ఆవిష్కరించారు. ఈసందర్భంగా గండ్ర దంపతులు మాట్లాడుతూ..లోక కళ్యాణార్థం నిర్మించి, స్వామి ప్రతిష్టన చేసుకున్న భూపాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి జనవరి 20న సంకల్పించుకున్న భూపాలపల్లి నుండి తిరుపతి పాదయాత్రను దాదాపు 25రోజుల్లో దాదాపు 680 కిలోమీటర్లు నడుచుకుంటూ మంగళవారం శ్రీవారి సన్నిధికి చేరుకొని మొక్కు తీర్చుకున్నట్లు ప్రకటించారు. పాదయాత్ర చేస్తూ తిరుపతి ప్రయాణం కొనసాగించిన తరుణంలో తోడుగా శంకర్, ప్రేమ్, తిరుపతి, రమేష్, అరవింద్, కార్తీక్‌లను ఆదేవుడే పంపించాడన్నారు. వారెవరిని పిలువలేదు వారే పాదయాత్రలో భాగమై నావెంట ఉండి నడిపించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. వారితో పాటు భూపాలపల్లి నియోజకవర్గం నుండి రాంశెట్టి లత, గాయపు శ్రీమాల, తిరుపతమ్మ, స్వప్న, పద్మ, సుజాతలు పాదయాత్రలో భాగం కావడం ఆవెంకన్న స్వామి దయ అని తెలిపారు. 25రోజుల పాదయాత్రలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర గురించి తెలుసుకుని స్వాగతం తెలుపడంతో పాటు మధ్యాహ్నం, సాయంత్రం బస చేయడం కొరకు మాత్రమే ఆశ్రయం ఇవ్వడంతో పాటు అన్నివిధాల సహకరించిన ప్రతి ఒక్కరికి, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాదయాత్ర విజయాన్ని ఆకాంక్షించి మమ్మల్ని సాగనంపి తిరిగి తిరుపతి నుండి భూపాలపల్లి చేరే వారికి మాకు నిరంతరం మంచి చెడ్డ విషయాలపై వాకబు చేస్తూ మాకు మనోధైర్యంను ఇచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజానీకం, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న అనుభూతులను పొందినట్లు తెలిపారు.

## మానసిక వికలాంగురాలిని రేప్ చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



రేగొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని రేపాక గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలిని అదే గ్రామానికి చెందిన పోరాండ్ల రాము అనే బైక్ మెకానిక్ తన ఇంటికి పిలుచుకొని అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు నిందితున్ని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపించినట్లు చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై ఎన్.రవికుమార్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ..మానసిక వికలాంగురాలిని అత్యచారం చేస్తుండగా గట్టిగా కేకలు వేయడంతో వికలాంగురాలు తల్లిదండ్రులు వచ్చి చూసినట్లు, వెంటనే సంఘటన స్థలం నుండి పోరాండ్ల రాము పారిపోయినట్లు తెలిపారు. దీంతో సదరు తల్లి రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై ఎన్.రవి కుమార్ కేసు నమోదు చేసి చిట్యాల సిఐ వేణుచందర్‌కి తెలిపినట్లు పేర్కొన్నారు. ఈవిషయాన్ని చిట్యాల సిఐ సీరియస్‌గా తీసుకొని నేరస్థుని కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తుండగా బుధవారం నిందితున్ని పట్టుకొని విచారించడంతో నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. దీంతో కోర్టులో నిందితున్ని హాజరు పరిచి జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐ వేణుచందర్ మాట్లాడుతూ..ఎవరైనా ఇలాంటి చర్యలకు ప్లాపడితే ఉపేక్షించేది లేదని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేనిచో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన బిజేపి

-అఖిలపక్ష పార్టీ నాయకుల ఆరోపణ

-16న జరిగే జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి

-అఖిలపక్ష పార్టీ నాయకుల పిలుపు



భూపాలపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

దేశంలో నరేంద్రమోడీ పాలనలో కార్మిక హక్కులను కాలరాశి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని అఖిలపక్ష పార్టీ నాయకులు ఆరోపించారు. ఈనెల 16న నరేంద్రమోడీ అవలంభిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా నిర్వహించే జాతీయ సమ్మెను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్‌లు పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ..దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 44కార్మిక చట్టాలను నాలుగు కోడలు విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను గుత్తపెట్టుబడుదారులకు ధారధత్వం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ఆదాని, అంబానీల బడా పెట్టుబడుదారులకు అప్పగిస్తున్నాడని మండిపడ్డారు. ఇలాంటి మోడీ అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికవర్గం అన్ని పార్టీల ప్రజా సంఘాల నాయకులు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సందర్భంగా వారు కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, చల్లూరి మధు, క్యాతరాజు సతీష్, వెలిశెట్టి రాజయ్య, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, సిరుప అనిల్, పిల్లలమర్రి శారధ నారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు జంపయ్య, పిప్పాల రాజేందర్, సాంభమూర్తి, శ్రీకాంత్, అస్లాం, ఏ.రమేష్, శేఖర్, రజాక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నవమాసాలు మోసి కన్నబిడ్డను
# కంపచెట్లలో వేసిన కసాయి తల్లి

**మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**




నవమాసాలు మోసి పేగు తెంచుకొని పుట్టిన బిడ్డను అమానుషంగా కంప చెట్లల్లో వదిలేసింది ఓ కసాయితల్లి. వివరాలలోకి వెళితే మండలంలోని సుల్తాన్‌పూర్ తండా శివారులోని కంపచెట్లలో అప్పుడే పుట్టిన ఆడ శిశువును ముళ్ల పొదల్లో వదిలేసి వెళ్లారు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు. బుధవారం ఉదయం 7.30గం.ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన ఆశావర్కర్ శాంతి కుమారుడు చందు బహిర్భూమికి వెళ్లగా పాప ఏడుస్తున్న అరుపులు వినపడటంతో చుట్టూ వెతికాడు. పక్కనే ఉ న్న ముళ్ల పొదల్లో గోనె సంచి పాపమీద కప్పి ఉండటంతో తొందరగా గుర్తించలేకపోయాడు. మళ్లీ పాప అరుపులు వినపడటంతో గోనె సంచిని తొలగించి చూడగా ఆడశిశువు ముళ్ల పొదలలో కనిపించింది. వెంటనే తండావాసులకు, తన తల్లికి తెలియజేయడంతో ముళ్ల పొదలలో ఉన్న ఆడ శిశువును తండాకు తీసుకొని పోయి స్నానం చేయించి పాలు పట్టి వెంటనే మఠంపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఐసిడిఎస్ అధికారులు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. డాక్టర్ సుధాకర్‌నాయక్ ప్రధమ చికిత్స అదించి హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించాలని చెప్పారు. విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సూప ర్వైజర్ వసంత లక్ష్మి సూచనల మేరకు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సూర్యాపేటకు చెందిన సాయిత్రిలోక్ పాప ఆరోగ్యంపై డాక్టర్‌ను అడిగి తెలుసుకునా ్నరు. వెంటనే సూర్యాపేట ప్రభుత ్వ ఆస్పత్రికి తరలించారు. పాప ఆరోగ్యం నిలడకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పాపను ముళ్ల పొదల్లో వేసిన వ ్యక్తులు ఎవరు, ఎందుకు ముళ్లపొదల్లో వేశారో అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. పిల్లలులేక ఆస్పతుల చుట్టూ ఎందరో దేవాలయాల చుట్టు తిరిగి పిల్లలు కావాలని దేవుళ్ల్లకు మొక్కుతూ ఉంటారు. కానీ కొందరు అపుడే పుట్టిన పాపను ముళ్ల పొదలలో పడేసి వెళ్లడంపట్ల పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

**దేవరకొండ,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై మెయిన్ సెంటర్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది. చేతికి అందే ఎత్తులో వైర్లు ఉండటంతోపాటు పలుమార్లు వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు ఎగసి పడుతుండటంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సమీపంలో చిరువ్యాపారుల దుకాణాలు ఉన్నాయి. అదేవిదంగా మెయిన్ సెంటర కావడంతో ఆటోలు ఇక్కడే నిలుపుదల చేస్తుండటంతో పాటు కూరగాయల మార్కెట్, చిరువ్యాపారస్తుల దుకాణాలకు నిత్యం ప్రజలు తమ అవసరాల నిమిత్తం వస్తుండటంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది.ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయకపోవడం, దానిని ఆనుకుని చిరువ్యాపారులు తమ దుకాణాలను నడుపుతుండగా, ట్రాఫిక్ సమ్యస్యతో జనం రద్దీ ఎక్కువై ఆసమయంలో రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ఎలాంటి ప్రమాదం వాటిల్లుతుందోనని ప్రజలు, వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని,లేదంటే ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి చట్టూ ప్రమాదం జరుగకుండా రక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు, ప్రయాణికులకు, ఇతరులుకు విద్యుత్ వల్ల ప్రాణ నష్ట జరగకముందే సంబందిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



**ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి వేరే చోట ఏర్పాటు చేయాలి:**
**రజక సంఘం కోశాధికారి, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు పగిళ్ల బుచ్చయ్య**




చిరు వ్యాపారుల దుకాణాల ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కంచె లేకుండా ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ షార్ట్ సర్క్యూట్ వస్తే ప్రజల ప్రాణాలకే ప్రమాదం. ఇక్కడ నిత్యం జనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతవాసులు భయపడుతున్నారు.ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతూ ఉన్నాయి.ప్రమాదాలు జరుగకముందే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు, ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి, వేరే చోట ఏర్పాటు చేయాలి.

**ప్రమాదాలు జరుగక ముందే సమస్యను పరిష్కరించండి:**
**నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు కొడిదల రామకృష్ణ**



ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ప్రమాదం పొంచి ఉన్నది. ఈప్రాంత వారంతా భయపడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైర్లను గుర్తించి,ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. ఈ సవస్యపై తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

# కోరిన కోర్కెలు తీర్చే శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి



**నేటి నుండి ఐదు రోజులు పాటు ప్రత్యేక పూజాలు**
**ముస్తాబైన ఆలయం, ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**


**పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలంలోని బాలాజీనగర్‌తండా గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి పూజకు వేళ అయింది, దేవాలయం 52వ వార్షిక భక్తోత్సవాలకు ఆలయం ముస్తాబైంది,ఎన్నో సంవత్సరాలుగా మండలంలో భక్తుల చేత నిత్యారాధన, తీర్థప్రసాదాలు, పూజలు అందుకుంటున్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిగా బాలాజీనగర్‌తండాలో వెలిసిన స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి నిర్వహకులు ఉత్సవాలకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు,ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పంచామి సందర్భంగా ఐదు రోజుల పాటు గ్రామంలో జాతర జరుగుతుంది,ఈ నెల పిబ్రవరి 14వ నుండి 18వ తేదీ వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయి,ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు, ఈ గ్రామాంలోని గిరిజనలు జాతర మాసం సందర్భంగా శ్రీబాలాజీస్వామిని భక్తి శుద్ధలతో పూజించడంతో పాటు గ్రామంలోకి మద్యం,మాంసం నిషేదించుకోవడం జరుగుతుంది,జాతర సందర్భంగా ఆలయం ప్రాంగణంలో క్రీడా పోటీలు,అన్నధాన కార్యక్రమాలు,ఆర్కెస్ట్రా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు, శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి పూజలు అనంతరం ముత్యాలమ్మతల్లి గుడి వద్ద భక్తలు బోనాలను సమర్పించుకోవడం జరుగుతుంది,



**ఐదు రోజులు పాటు ప్రత్యేకమైన పూజలు:బావోజీ జాన్యనాయక్**

ఈ ఆలయంలో ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఈ నెల పిబ్రవరి 14వ తేదీన నుండి 18న తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయని ఆలయ పూజారి బావోజీ హంజా నాయక్ తెలిపారు,ఈ నెల 14న దేరా కార్యక్రమం, 15న తేదీన శ్రీ సీతారామచం ద్రస్వామి పూజా కార్యక్రమం, 16న గణపతిపూజ, పుణ్యహావాచనము, రుద్రాభిషేకం, హనుమదాభిషేకం, ఆకుపూజ, కార్యక్రమాలు, 17న తేదీన శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం సమయంలో పెద్దపూజ, అగ్నిగుండం పూజలు నిర్వహించబడును అని ఆయన తెలిపారు.

**ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి దేవస్థాన చైర్మన్: మేగావత్ బన్సిలాల్**



ఈ నెల 14వ తేదీ నుండి బాలాజీనగర్‌తండాలోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు దేవస్థాన కమిటి చైర్మన్ మేగావత్ బన్సిలాల్ తెలిపారు,బుదవారం నాడు దేరా కార్యక్రమం అనంతరం దేవాలయం స్వామివారి సన్నిధి వద్ద కొబ్బరికాయలకు సంబందించిన వేలం పాట నిర్వహించబడును కావున ఆసక్తికల్గిన వారు వేలంలో పాల్గొనగలరు,15వ తేదిన స్వామి కళ్యాణములో పాల్గోను భక్తులు ముందుగా 501 రూపాయలు చెల్లించి రసీదు పొంది కళ్యాణంలో పాల్గొనగలరు, కావున మండలంలోని ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ఉన్న మండంలలోని ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరు ఆయన కోరారు.

